


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
గురువారం 15 ఆగష్టు 2024 13పేజీలు



పాఠకులకు
మిత్రులకు
శ్రేయోభిలాషులకు
78 వ స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
సూర్య దినపత్రిక
కరీంనగర్ యూనిట్ కార్యాలయం
గ్రా. రామకృష్ణ కాలనీ
మం.తిమ్మాపూర్


# అన్ని రాష్ట్రాలకు ఎస్ఆర్ఆర్ రాఖీలు...

-ఏటా 50 వేల రాఖీల తయారీ

-పెద్దపల్లిలోనే తక్కువ ధరలో రాఖీలు

2లో

సూర్య-పెద్దపల్లి టౌన్








# స్త్రీనిధి బ్యాంక్ రుణాల్లో మెట్‌పల్లి మొదటి స్థానం..

- మంత్రి సీతక్క చేతుల మీదుగా అవార్డు ప్రధానం

2లో

సూర్య మెట్‌పల్లి

మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు స్త్రీనిధి బ్యాంక్ రుణాలు పొందడంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన పట్టణ మహిళా సమాఖ్య, మెట్‌పల్లి మున్సిపల్ మెప్మా విభాగం రాష్ట్ర వ్యాప్తంగా మొదటి స్థానం లో నిలిచింది.



## బాలుడి కిడ్నాప్

# కథ సుఖాంతం

8లో

సూర్య మెట్‌పల్లి:-











# అన్ని రాష్ట్రాలకు ఎస్ఆర్ఆర్ రాఖీలు...

**సూర్య-పెద్దపల్లి టౌన్**



సోదరీసోదరుల మధ్య బంధానికి చిహ్నం రక్షాబంధన్... సోదరీమణులు ఆత్మీయత అనురాగాలకు ప్రతీక రాఖీ... ఈ రాఖీ కోసం సోదరీమణులు ఎంతటి ఖర్చుకై నా వెనుకాడరు. అది కట్టించుకొని మురి సిపోని సోదరుడు ఉండరు. అలాంటి సోదరీ, సోదరులకు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎస్ ఆర్ ఆర్ కేంద్రం నిర్వాహకులు ఇల్లందుల కృష్ణమూర్తి రాఖీ లు తయారు చేస్తున్నారు. గతంలో కంటే 80 శాతానికి పైగా తగ్గిన ధరలతో వాటిని విక్రయిస్తున్నారు. కలకత్తా, రాజస్థాన్తో పాటు ఇతర దూర ప్రాంతాల నుంచి తెచ్చి ఇక్కడ విక్రయించే వాటితో సంబం ధం లేకుండా ఉన్న చోటే చక్కటి రాఖీలు పెద్దపల్లి జిల్లా కేంద్రంలో సిద్ధమయ్యా యి. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పటి వరకు రాఖీలు తయారు చేసే కేంద్రమే లేదు. తొలిసారిగా రాఖీలు తయారు చేసే నే ద్రాన్ని పెద్దపల్లిలోని ఎస్ఆర్ఆర్ సెంటర్ యజమాని ఇల్లందుల కృష్ణ మూర్తి జిల్లా కేంద్రంలో ఎనిమిదేళ్ల క్రితం నెలకొల్పాడు. దీంతో దూరభారం తగ్గి రాఖీల ధరలు తగ్గడమే కాకుండా అనుకున్న డిజైన్స్ ఆర్డర్ ఇచ్చి తయారు చేసుకునే వెసులుబాటు కలిగింది. అంతే కాకుండా రాఖీల తయారీతో ఈ ప్రాంత వాసులకు ఉపాధి లభించింది. ప్రతి ఏడాది కలకత్తా, గుజరాత్ నుండి రాఖీలు కొనుగోలు చేసి విక్రయించే కృష్ణమూర్తి ఎని మిదేళ్ల క్రితమే పెద్దపల్లిలో రాఖీలు కే తయారు చేయడం మొదలు పెట్టారు. గుజరాత్, హర్యానా, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్ , రాజస్థాన్తోపాటు పలు రాష్ట్రాల నుండి ముడి సరుకులు తీసు కొచ్చి పెద్దపల్లిలో రాఖీలు తయారు చేయించారు. దీంతో గతంలో రూ.10కి దొరికే రాఖీలు ప్రస్తుతం రూ.2కే దొరుకుతున్నాయి. 80శాతంకు పైగా రాఖీల ధరలు తగ్గడంతోపాటు 3వేల మందికి రాఖీల తయారీతో ఉపాధి లభించింది. ఒక్కో మహిళ రోజుకు రూ. 300 నుండి రూ. వెయ్యి వరకు సంపాదిస్తున్నారు. ధరలు తగ్గడంతోపాటు ఉపాధి కల్పించి న కృష్ణమూర్తిని వ్యాపారవర్గాలు అభి నందిస్తున్నాయి. పెద్దపల్లిలో తయారైన రాఖీలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్తో పాటు చత్తీస్ ఘడ్, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, కర్నాటక, ఒడిశా, హర్యానా, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాలతోపాటు అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, కెనడా దేశాలకు సరఫరా అవుతున్నాయి. ఇక్కడ 10పైసల నుంచి రూ.300 వరకు విలువ గల 50వేల రకాల రాఖీలను తయారు చేసి విక్ర యిస్తున్నారు. బార్ కోడింగ్ పద్ధతిలో యారు బిల్లింగ్ చేస్తున్నారు. హైదరాబాదీలోని దుకాణాలలో విక్రయిస్తున్నారు.

### తక్కువ ధరలో రాఖీలు

**-ఇల్లందుల కృష్ణమూర్తి, ఎస్ఆర్ఆర్ రాఖీ సెంటర్**

రాఖీ తయారీ కేంద్రం నెలకొల్పడంతో గతంలో కంటే 80శాతం ధరలు తగ్గాయి. ఎస్ఆర్ఆర్ సీజన్ సెంటర్లో హెూల్సేల్, రిటేల్లో రాఖీలు విక్రయిస్తున్నాం. ఇతర రాష్ట్రాల నుండి ముడి సరుకులు తీసుకువచ్చి రాఖీలు తయారు చేయడం వల్ల ఈ ప్రాంతంలోని 2వేల మందికిపైగా మహిళలకు గత కొన్నేళ్లుగా ఉపాధి కల్పిస్తున్నాం. జనవరి నుంచి ఆగస్టు వరకు 8 నెలలపాటు మహిళలకు ఉపాధి అవకాశాలు లభించాయి. వచ్చే ఏడాది జనవరి, ఫిబ్రవరి నెలలో మహిళలకు రాఖీల తయారీపై ఉచిత శిక్షణ ఇప్పిస్తాం. గతంలో కలకత్తా నుంచి తెచ్చి రాఖీలను విక్రయించేవాళ్లం. ఇప్పుడు 10 రాష్ట్రాలకు సరఫరా చేస్తుండడం సంతోషాన్నిస్తోంది.

## గంగనాల ఆయకట్టు కు తుం ఎర్పాటు చేయ్యాలి

**- ఎంపీ అరవింద్కి వేములకుర్తి బిజెపి నాయకులు వినతి**

**సూర్య ఇబ్రహింపట్నం**



జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామ గోదావరి నదిపైన 1959 సవత్సరంలో నిర్మించిన గంగనాల అయకట్టు కాలువకు ప్రత్యేక తుం ను ఎర్పాటు చేసి తుం ద్వారా నిటిని విడుదల చేసెల చుడాలని వేములకుర్తి బిజెపి నాయ కులు బుధవారం నిజామాబాద్ ఎంపి అరవింద్ దర్మపురి ని కలిసి వేములకుర్తి గ్రామంలో గోదవరి నది పైన ఉన్న గంగనాల ఆయకట్టు ఇబ్రహిం పట్నం మండలం లోని వేములకుర్తి,యామపుర్, ఫకిర్ కోండాపుర్, మల్లపుర్ మండలం లోని నడికుట, మెగిలిపెట్, ఓబులపుర్, సంఘెం శ్రీరాంపుర్,దామరాస్ పెల్లి వాల్గోండ గ్రామలలోని 3 వేల ఎకరాలకు సాగు నిరు అందుతోదని, ఎగువన నిర్మల్ జిల్లా పోన్ కల్-జగిత్యాల జిల్లా ములరాంపుర్ గ్రామల మధ్య 55 గేట్ల తో సదర్ మాట్ బ్యారేజ్ నిర్మణం తో గంగనాల కు వచ్చే పాయలో సదర్ మాట్ బ్యారేజ్ నిర్మాణం లో సంబదిత కాంట్రాక్టర్ రాల్లు వేయం తో సాగునీటి కి తివ్ర ఇబ్బందులు అవుతున్నయన్నారు. సంబదిత ఉన్నత అదికారులతో మాట్లాడీ ప్రత్యేక తుం ఎర్పాటు చెయ్యలని కోరారు.ఇబ్రహింపట్నం-వేములకుర్తి గ్రామల మధ్య ఉన్న లింక్ రోడ్డు 1.5 కిలో మిటర్ గలది నిర్మాణ దశలో అగిపోయిదని నిర్మాణం కోసం కృషి చెయ్యలని ఎంపీకీ బిజెపి నాయకులు వినతిపత్రం సమర్పించి కోరారు. ఈకార్యక్రమంలో సినియర్ బిజెపి నాయకులు కోటగిరి వెంకటస్వామి, మాలేపు శ్రీనివాస్, అరె రమేష్, పోన్నం గణేష్,సున్నం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఈ కార్యదర్శి మాకొద్దంటూ గ్రామస్తుల నిరసన

**- ఎంపీడీవోకు ఫిర్యాదు చేసిన గూడెం ప్రజలు.**

**సూర్య,రాయికల్**

ప్రజలకు సేవలు అందించాల్సిన గ్రామ కార్యదర్శి, ప్రజల నుండి ప్రతి పనికి పైసలు ఆశిస్తూ,ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాడని మా గ్రామానికి ఈ కార్యదర్శి వద్దంటూ రాయికల్ మండలంలోని కైరిగూడెం గ్రామస్తులు స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలిపారు.కాగా గ్రామానికి చెందిన బాధితుడు భీంరెడ్డి మాట్లాడుతూ నా ఇల్లు కు ఇంటి నెంబర్ ఇచ్చి,రిజిష్టేషన్ చేపించుటకు పంచాయితీ కార్యదర్శి ముప్పయి వెయ్యిల రూపాయలు లంచం తీసుకున్నారు అని,రిజిష్టేషన్ చేయించక పోగా,ఇదేం అని అడుగగా ఎం చేసుకుంటావో చేసుకొమ్మని పైసలు తిరిగి ఇవ్వను అని బెదిరింపులకు గురిచేస్తున్నారని ఎంపీడీవో కు ఫిర్యాదు చేశారు. అలాగే ఇతర బాధితులు మాట్లాడుతూ గ్రామంలో ప్రజలకు ఏ సంక్షేమ పథకం అందాలన్న కార్యదర్శికి పైసలు ఇస్తేనే పని చేయడం జరుగుతుందని,పెన్షన్ ఇస్తే 200,ఉపాధి హామీ కూలి ఇప్పించాలంటే 500 రూపా యలు తీసుకుంటున్నాడని ఎంపీడీవోకు విన్నవించారు.ఈ కార్యదర్శిని సస్పెండ్ చేసి,మా డబ్బులు మాకు ఇప్పించాలని గ్రామస్తులు ఎంపీడీవోకు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా ఇట్టి విషయమై విచారణ జరిపి గ్రామస్తుల కు న్యాయం చేస్తానని ఎంపీడీవో చిరంజీవి తెలిపినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్,ఉప సర్పంచ్, గ్రామస్తులు,యువకులు పాల్గొన్నారు.

## డబ్బులు డిమాండ్ చేశారు ఇవ్వకపోతే ఫిర్యాధు చేశారు

**-పూడూరు సింగిల్ విండో ఛైర్మన్ బండ రవీందర్ రెడ్డిలి**

**సూర్య కొడిమ్యాల**




జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం లోని పూడూరు సింగిల్ విండో కార్యాలయం లో బుదవారం సహకార సంఘం చైర్మన్ బండ రవీందర్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డైరెక్టర్ల ఆమోదం తొ తీర్మానం చేసి తిప్పాయపల్లి గ్రామం లో గోదాం కడుతున్నాను అని తెలిపారు.ఇది రైతుల సౌలాభ్యం కోసమే నిర్మాణం చేపట్టామని అన్నారు.దాంట్లో ఎలాంటి అవినీతి కానీ అక్రమాలు కానీ చేయలేదు అని చెప్పారు.మెజారిటీ సభ్యుల ఆమోదం తొ పనులు చేపట్టడం జరుగుతుంది అని అన్నారు.ఒకరిద్దరు సభ్యులు కేవలం డబ్బులు డిమాండ్ చేశారు నేను అలాంటి వాటికి ఒప్పుకోకపోవడం తో నా మీద ఇలాంటి తప్పుడు ఫిర్యాదులు చేశారు అని చెప్పారు. మొదటి నుండి అభివృద్ధి కి సహకరించకుండా అడ్డుపడుతున్నారు అని చెప్పారు. ప్రతి పని సంబంధిత అధికారుల పర్యవేక్షణలో జరుగుతుంది అని అన్నారు.రైతుల మేలు కోసం పనులు చేస్తే ఈ విధంగా అడ్డుకోవడం సరియైన విధానం కాదు అని అన్నారు. మా పై తప్పుడు ఫిర్యాదులు చేసి మమ్మల్ని అగౌరపరుస్తున్న వారి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు బుదవారం ఫిర్యాధు చేశామని తెలిపారు.ప్రతి పని రైతుల మేలు కోసమే చేస్తున్నామని చిత్తశుద్ధితో పని చేస్తు న్నామని తెలిపారు.ఈ కార్యక్రమం లో పూడూరు సింగిల్ విండో చైర్మన్ బండ రవీందర్ రెడ్డి, వైస్ చైర్మన్ సావనపల్లి రమేష్,డైరెక్టర్లు నాగభూషన్ రెడ్డి, వేముల శివప్రసాద్ రెడ్డి, నోముల శ్రీనివాస్ రెడ్డి,బొక్కేన మల్లయ్య, మొగిలి లచ్చయ్య, కంబల ఐలయ్య, కోలాపూరి బాబమ్మ, పాల్గొన్నారు.

## మొక్కలు ప్రకృతి ప్రసాదాలు,పెంచి రక్షించాలి

**సూర్య, రాయికల్**



మొక్కలు పెంచి భావితరాలకు ఆదర్శవంతంగా నిలవాలని జగి త్యాల ఎలక్ట్రికల్ డిఈ రాజరెడ్డి అన్నారు.బుధవారం రాయికల్ మండలంలోని వీరాపూర్ గ్రామంలో లైన్ ఇన్స్పెక్టర్ గన్నే మల్లారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వనమహెూత్స కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మెరుగైన పర్యావరణంతో కూడిన భూమిని అందించడం మనందరి బాధ్యతగా గుర్తించాలని అన్నారు.పర్యావరణం-ప్రగతిని సమన్వయం చేసుకొని ముందుకు సాగినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆ దిశగా ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మొక్కలు పెంచడంతో వర్షాలు,పరిశుభ్రత, స్వచ్ఛమైన గాలి లభిస్తుందన్నారు. మొక్కలు ప్రకృతి ప్రసాదాలు అనీ,ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించే బాధ్యత తీసుకోవాలన్నారు.అనంతరం గన్నే మల్లారెడ్డి చేస్తున్న సేవలను కొనియాడి శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రూరల్ ఏడీఈ హరీష్,రాయికల్ ఏఈ అర్జున్,లైన్ ఇన్స్పెక్టర్ గన్నే మల్లారెడ్డి, లైన్మెన్ గంగారెడ్డి,అసిస్టెంట్ లైన్మెన్ నారాయణ, జూనియర్ లైన్మెన్లు ఎస్. శ్రీనివాస్,జె.శ్రీనివాస్,ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్,ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# స్త్రీనిధి బ్యాంక్ రుణాల్లో మెట్పల్లి మొదటి స్థానం

(మొదటి పేజి తరువాయి)

ఈ మేరకు హైదారాబాద్ లో నిర్వహించిన స్త్రీనిది 11వ వార్షకోత్సవ కార్యక్రమంలో మంత్రి సీతక్క మెప్మా ఏవో శ్రీనివాస్ గౌడ్, మెప్మా టీఎంసీ శివ కుమార్, మహిళా సమాఖ్య పట్టణ అధ్యక్షురాలు బబ్బూరి లక్ష్మి లకు అవార్డులను అందించారు.

## మహిళకు రక్తదానం చేసి ఆదుకున్న యువకుడు

**సూర్య మల్యాల**



మల్యాల కేంద్రానికి చెందిన కొండబట్టిని గంగుబాయి అనే మహిళ రక్తహీనతతో బాధపడుతూ జగిత్యాలలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళకు ఏ పాజిటివ్ రక్తం అవసరమని డాక్టర్ వారి కుటుంబ సభ్యులకు చెప్పడంతో మహిళ కుటుంబ సభ్యులు మల్యాల మండల చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షుడు దూడం రామాంజనేయులు ని సంప్రదించడంతో ముత్యంపేట గ్రామానికి చెందినమునిగంటి గంగాధర్ బాలే శ్రీకాంత్ లతో రక్తదానం చేయించినట్టు రామాంజనేయులు తెలిపారు

## పాఠశాలలో వాటర్ ఫ్యూరిఫైయర్ ఏర్పాటు

**సూర్య మల్లాపూర్**



విద్యార్థులకు స్వచ్ఛమైన నీటిని సరఫరా చేయడానికి మండలంలోని సిర్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ నల్ల బాపురెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాటర్ ఫ్యూరిఫైయర్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నరసింగరావు బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎలాల జలపతిరెడ్డి, మాజీ జడ్పిటీసి ఆకుల లింగారెడ్డి, ఎంపీపీ రాజన్న, నల్ల శ్రీనివాస్, సోమ నాగార్జున్, పెంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల లో తిరంగా ర్యాలీ

**సూర్య మల్యాల**



హర్ ఘర్ తిరంగా యాత్ర కార్యక్రమంలో భాగంగా మల్యాల మండల కేంద్రంలోబిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో భారీగా తిరంగా ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమంలో మేజర్ గ్రామపంచాయతీ ఈవో శ్రీకాంత్ బిజెపి మండల అధ్యక్షులు నేరెళ్ల సతీష్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి గాజుల మల్లేశం మాజీ ఎంపిటిసి సంఘాని రవి బిజెపి మహిళలు నాయకులు విద్యార్థులు ప్రజలుతదితరులు పాల్గొన్నారు

## అల్లే పురుషోత్తం కు జువ్వాడి ఆత్మీయ సన్మానం

**సూర్య,రాయికల్**



జగిత్యాల జిల్లా అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నికైన న్యాయవాది అల్లె పురుషోత్తం ను కోరుట్ల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత,గిరిజన,ఆదివాసి వర్గాలకు న్యాయం చేయాలని, వారి హక్కుల కోసం రక్షణ కవచంలా పని చేయాలని ఆయన సూచించారు.న్యాయ వాదిగా,సామాజిక సేవకుడిగా మరిన్ని రంగాల్లో రాణించాలని, అట్రాసిటీ చట్టం ద్వారా బాధితులకు న్యాయం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ వృత్తి ధర్మం తో పాటు,బాధ్యతలు సక్రమంగా నిర్వహిస్తు ప్రజలకు సేవలు అందిస్తానని పేర్కొన్నారు.

## అత్యవసర సమయంలో ప్లేట్లెట్స్ దానం చేసిన జర్నలిస్ట్

**సూర్య,రాయికల్**



జగిత్యాల లోని ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందుతున్న రామాజీపేట గ్రామానికి చెందిన ఓ పేషెంట్ కి అత్యవసరంగా చికిత్స నిమిత్తం ప్లేట్ లెట్స్ అవసరమని వైద్యుడు సూచించగా,ఈ సమాచారం తెలుసుకున్న రామాజీపేట గ్రామానికి చెందిన జర్నలిస్ట్ రామాపతిరావు స్పందించి, జగిత్యాల లోని భారతి బ్లడ్ బ్యాంక్ కు వెళ్లి ప్లేట్లెట్స్ దానం చేశారు.అత్యవసర సమయంలో పేషెంట్ ని ఆదుకున్న దుగ్యాల రమాపతిరావుని పేషెంట్ కుటుంబ సభ్యులు,గ్రామ ప్రజలు అభినందించారు.

# బీడీ కార్మికులకు ,ప్యాకర్లకు జీవన భృతి కల్పించాలి

**సూర్య -కోరుట్ల**

తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 7 లక్షల మంది బీడీ కార్మికులు ఉన్నారనీ వీరికి గతంలో మాదిరిగా నెలలకు 20 రోజులు పని ఇవ్వడం లేదని, అతి తక్కువ పనితో వచ్చే బట్వాడాలతో కార్మికుల కుటుంబాలు బతకలేని పరిస్థితులు ఉన్నాయని, అందువలన బీడీలు చుట్టే కార్మికులకు ,బీడీ ప్యాకర్స్ కు, బ్రాంచుము నీంలకు, గంపవాలా, బట్టీవాలా మొదలైన కేటగిరీల వారందరికీ జీవన భృతి ఇవ్వాలని, 2015సం.లో వేలాదిమంది కార్మికులతో చేసిన పోరాటాల ఫలితంగా ఈరోజు నెలకు రూ. 2016/- జీవన భృతి వస్తుందని, వీరందరికీ కూడా ప్రభుత్వం జీవనభృతినీ కల్పించాలని తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్టియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం. నరేందర్ అన్నారు. బుధవారం ఆర్డీవో కార్యాలయం ముందు ఐ ఎఫ్ టి యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 2014 ఫిబ్రవరి 28వ తేదీ కంటే ముందు పిఎఫ్




నెంబర్ కలిగి ఉన్న కార్మికులకు మాత్రమే జీవన భృతి ఇస్తామని జీవో తీసుకువచ్చిందని, 2014 తర్వాత పిఎఫ్ నెంబర్స్ వచ్చినవారు వందలాది మంది కార్మికులు ఉన్నారని, వీరికి గత 9 సం.లు గా జీవనభృతి రావడం లేదని రాష్ట్ర ప్రభుత్వ విధానాన్ని నరేందర్ తీవ్రంగా విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అతి తక్కువ వేతనాలతో బీడీ కార్మికులుబతుకు తున్నారన్నారు.ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి సవరించిన కనీస వేతనాలజీవోను, రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.2023 నవంబర్ నెలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆరు (6) గ్యారెంటీ పథకాలను ప్రకటించింది. ఇందులో నెలకు ఇస్తున్న 2016 రూపాయల జీవన భృతిని చేయూత పథకం కింద నాలుగు వేల(4000) రూపాయలకు పెంచి ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చి 8 నెలలు గడిచినప్పటికీ చేయూత పథకం కింద నెలకు 4000 రూపాయల జీవనభృతిని వెంటనే ఇవ్వాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా 2014 ఫిబ్రవరి 28వ తేదీ కట్ ఆఫ్ తేదీని వెంటనే తొలగించి ఎలాంటి షరతులు ఆంక్షలు లేకుండా బీడీలు చుట్టే కార్మికులకు బీడీ ప్యాకర్లకు మునీములకు బట్టి వాళ్లకు బీడీ కమిషన్ దారులు అందరికీ చేయూత పథకం కింద ప్రతినెల 4000 రూపాయలను వెంటనే ఇవ్వాలని ఎం నరేందర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమం లో యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.నరేందర్ తో పాటు ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి జిందం ప్రసాద్, జిల్లా నాయకులు ఆరెల్లి భీమయ్య ,బీడీ కార్మికులు బీడీ ప్యాకర్లు, బీడీ మునీంలు, కార్మికులు పాల్గొన్నారు.

## పాడి పశువుల యూనిట్ లబ్ధిదారులకు శిక్షణ

**సూర్య కథలాపూర్**



మండల కేంద్రంలోని రైతు వేదికలో బుదవారం పాడి పశువుల లబ్ధిదారులకు వెటర్నరీ వైద్యులు అంకం శ్రీనివాస్, దివ్యశ్రీ లు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి పశువుల యూనిట్ , కోళ్ల యూనిట్ల లబ్ధిదారులతో సమావేశమై శిక్షణ, వాటి సంరక్షణ పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఏ పి ఎం నరహరి, సి సి లు తెడ్డు అంజయ్య, విజయ నిర్మల,అశోక్, రాజు,లబ్ధిదారులకు తదితరులు ఉన్నారు.

## అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తా

**- ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్**

**సూర్య జగిత్యాల**



నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా పని చేస్తా అని ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణం లోని పొన్నాల గార్డెన్స్ లో జగిత్యాల పట్టణం, అర్బన్ మండలానికి చెందిన 243 మంది లబ్ధిదారులకు సిఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 80 లక్షల 52 వేల రూపాయల విలువగల చెక్కులను బుధవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ ఏ ఎం సి ఛైర్మెన్ దామోదర్ రావు,మైనార్టీ నాయకులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు,మాజీ సర్పంచ్ లు,మాజీ ఎంపీటీసీ లు, ప్రజాప్రతినిదులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్య వైశ్య సంఘ భవనం ప్రారంభం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణములోనీ 46వ వార్డు రాంబజార్ లో నూతనంగా నిర్మించిన ఆర్యవైశ్య సంఘ భవనాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్, ఎమ్మెల్సీ టి. జీవన్ రెడ్డి లతో కలిసి బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆడువాల జ్యోతి, వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, స్థానిక కౌన్సిలర్ బొడ్ల జగదీష్,సంఘం అధ్యక్షుడు మంచాల కృష్ణ ,గౌరవ అధ్యక్షులు ఎర్రవెల్లి సురేష్,ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,వైశ్య సంఘం సభ్యులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సీతారామంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన

**సూర్య కథలాపూర్**



మండల కేంద్రంలో బుదవారం శ్రీ సీతారామాంజనేయ స్వాముల విగ్రహా ప్రతిస్టాపన కార్యక్రమం ను ఘనంగా నిర్వహించారు. ప్రధాన అర్చకులు మునిగోటి రవి శర్మ, పులికాంత ప్రమోద్ కుమార్ ఆద్వర్యంలో పూర్ణహూతి,శాంతి కళ్యాణం, హెూమం వంటి పూజలతో ద్వజస్తంభ ప్రతిష్టాపన చేసి సీతారాముల కళ్యాణం ను ఘనంగా నిర్వహించారు.ఈ స్వామి వారి కల్యాణంను తిలకించడానికి మహిళలు భారీగా తరలి వచ్చారు. తిపిరెడ్డి అనంత రెడ్డి దంపతులు సీతారామాంజనేయవిగ్రహం ను, ధ్వజ స్తంభం ను బావు ప్రసాద్ గౌడ్ దంపతులు కానుకగా ఇచ్చినట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు తిక్క మల్లేశం తెలిపారు. అనంతరం భక్తులకు నిర్వాహకులు అన్నదాన కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచు కంటే నీరజ - సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి గసిగంటి లత - వేణు, ఆలయ కమిటీ సభ్యులు రిక్కల సంజీవ రెడ్డి, కంటే ప్రవీణ్, చిలుక అశోక్, రమేశ్, బావు దేవరాజం, వర్ది నేని లింగారావ్, న్యావనంది శేఖర్, భక్తులు తదితరులు ఉన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ ఇంకెప్పుడు.?

**- చేప పిల్లలకు బదులు నగదు ఇస్తామన్న కాంగ్రెస్**

**- ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు కోమల్ల జలందర్**

**సూర్య గొల్లపల్లి**



గొల్లపెల్లి మండల కేంద్రంలో బుధవారం ముదిరాజ్ సంక్షేమ సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గొల్లపెల్లి మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కోమల్ల జలంధర్ మాట్లాడుతూ జూన్ జూలై మాసంలో వేయాల్సిన చేప పిల్లలు ఇంకా వేయలేదని గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో చేప పిల్లల పంపిణీ జరిగేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై 8 నెలలు గడుస్తున్నా ఇప్పటికి ముదిరాజులకు ఎన్నికల హామీలిచ్చిన ఏమికుడా నెరవేర్చలేదన్నారు. చేప పిల్లలకు బదులు నగదు ఇస్తామన్నారు దాని పై ప్రభుత్వం ఇప్పటికి ఎలాంటి స్పష్టత ఇవ్వలేదన్నారు. కొత్త ప్రభుత్వం పై ఎన్నో ఆశలు పెట్టుకున్న ముదిరాజులను ప్రభుత్వం ఆదుకోవడంలేదన్నారు. వెంటనే ముదిరాజులను బీసీ - ఏ కు మార్చాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఐతరవేని మల్లయ్య, ఐతరవేని ఆశలు, కోమల్ల రాజయ్య, బసవేని రమేష్, చంద్రయ్య, తిరుపతి, వెంకయ్య, గంగయ్య, లచ్చయ్య ,ఆకాష్ ముదిరాజ్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకులంలో ఓ మహిళకు పూనకం..

**..మల్లన్న గుడి కట్టించాలని కోరిక**

**.. సోషల్ మీడియాలో వీడియో వైరల్**

**సూర్య మెట్‌పల్లి**



గురుకులంలో ఓ విద్యార్థి తల్లి ఉన్నట్టుండి ఒక్కసారిగా కింద పడిపోయి కేకలు వేస్తూ పూనకం వచ్చినట్లు ఊగిపోయి పొర్లు దండాలు పెట్టింది. వివరాల్లోకి వెళితే... జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పెద్దాపూర్ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న కౌశిక్ అనే విద్యార్థి తల్లి కృష్ణవేణికి పూనకం వచ్చి కింద పడిపోయింది. నాగదేవత రూపంలో పూనకంతో ఇక్కడ మల్లన్న గుడి నిర్మిస్తే శాంతిస్తా... ఆలయం నిర్మించకపోతే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతాయంటూ ఆ మహిళ స్పష్టం చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.అయితే మంగళవారం గురుకుల పాఠశాలను సందర్శించేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వచ్చాడు ఆయన వచ్చి వెళ్లిన వెంటనే ఆ మహిళ పూనకంతో ఈ మాటలు మాట్లాడినట్లు జోరుగా చర్చ జరుగుతుంది. ఇదిలా ఉంటే గతంలో గురుకుల ప్రదేశంలో మల్లన్న గుడి ఉండేదని దానిని తొలగించారని దానిని నిర్మిస్తేనే విద్యార్థులకు ప్రజలకు క్షేమం అని కొంతమంది, ఇదంతా మూఢ నమ్మకం అని అలాంటిది ఏమీ లేదని కొందరు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు.

## జగిత్యాలలో జర్నలిస్టుల వంటావార్పు

**సూర్య జగిత్యాల**



జర్నలిస్టుల ఇళ్లస్థలాల సాధన కోసం గత 12 రోజులుగా చేపట్టిన నిరవధిక నిరసన దీక్షలో భాగంగా బుధవారం దీక్షా స్థలంలో వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. జర్నలిస్టులే స్వయంగా కూరగాయలు తరిగి వంటలు చేశారు. అనంతరం రోడ్డుపైనే సహపంక్తి భోజనాలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా టీయూడబ్ల్యూజే జగిత్యాల జిల్లా అధ్యక్షులు చీటీ శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇళ్ల స్థలాల కోసం గత 15 రోజులుగా వివిధ రూపాలలో నిరసన తెలిపినప్పటికీ ప్రభుత్వానికి, నాయకులకు చీమకుట్టినట్లయినా లేదని అన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి అవి పరిష్కారమయ్యేలా కృషి చేసే జర్నలిస్టులకే సమస్యలు వస్తే వాటిని తీర్చడానికి ప్రభుత్వం,ప్రజా ప్రతినిధులు ముందుకు రాకపోవడం శోచనీయమన్నారు.తమ న్యాయమైన కోరికను నెరవేర్చకుంటే రాబోయే రోజుల్లో తమ ఉద్యమాన్ని జిల్లా స్థాయికి విస్తరిస్థామని హెచ్చరించారు. జర్నలిస్టుల దీక్షలకు సారంగాపూర్ ప్రెస్ క్లబ్ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి,రాజశేఖర్, జగదీష్, శ్రీనివాస్, తదితరులు సంఘీభావం తెలుపగా వంట వార్పు కార్యక్రమానికి గో సేన అసోసియేషన్ జిల్లా యూత్ అధ్యక్షులు కట్ట శివకుమార్ సహకరించారు. ఈ కార్యక్రమంలో టి.యు.డబ్ల్యూ.జే.రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగుల గోపాల చారిలతోపాటు ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు పాల్గొన్నారు

## లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య -కోరుట్ల**



ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ బుధవారం కోరుట్ల పట్టణంలో లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి వారికి చెక్కులను అందజేశారు. పట్టణానికి చెందిన 41 మంది లబ్ధిదారులకు ఐదు లక్షల 36వేల 400 రూపాయల విలువైన చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఆయన వెంట టిఆర్ఎస్ నాయకులు కాశిరెడ్డి మోహన్ రెడ్డి, వరి కంటి సాగర్, బద్దినరేష్ ,అన్వర్, ఫాయిం, కేతిరెడ్డి భాస్కర్ రెడ్డి అతిక్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు ఎంపీ అరవింద్ సంఘీభావం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణంలో జర్నలిస్టులు తమ ఇళ్ళ స్థలాల సాధనకై 12 రోజులుగా నిర్వహిస్తున్న నిరసన దీక్ష కార్యక్రమంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ బుధవారం జిల్లా అధ్యక్షులు పైడిపల్లి సత్యనారాయణ రావుతో కలిసి పాల్గొని సంఘీభావం తెలిపారు. వారి వెంట బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇన్చార్జ్ డా. బోగ శ్రావణి జగిత్యాల పట్టణ అధ్యక్షులు రంగు గోపాల్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అనుమల కృష్ణ హరి, మండల అధ్యక్షులు, జిల్లా, మండల పదాధికారులు భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
పెద్దపల్లి
గురువారం 15 ఆగష్టు 2024 5


# ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షణ కవచం వినియోగించాలి

## - జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి

**సూర్య-పెద్దపల్లి రూరల్**



జిల్లాలోని కల్లుగీత కార్మికులు ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షణ కవచాన్ని వినియోగించాలని జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి పెద్దపెల్లి మండలంలోని పెద్ద కాలువల గ్రామంలో గీత కార్మికులకు , గౌడ కులస్తులకు కాటమయ్య రక్షణ కవచం వినియోగం పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి జి.అనిల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ, రాక్ మౌంటెన్ నిష్ణాతులైన శిక్షకుల ద్వారా కలుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని , దీని వినియోగం విధానం మెలుకువులను నేర్పించడం జరుగుతుందని అన్నారు. గీత కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు బారిన పడకుండా వారి వృత్తిని కొనసాగించేందుకు అవగాహన కల్పిస్తున్నామని, కాటమయ్య రక్షణ కవచం సురక్షిత పరికరం అని, దీని వల్ల చెట్టు ఎక్కే వారికి ప్రమాదం తగ్గుతుందని, సురక్షితమైన పని వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ఈ రోజు మొత్తం 35 మంది గీత కార్మికులకు శిక్షణ అందించామని, ఇందులో పాల్గొనేందుకు ఆసక్తి చూపించిన గీత కార్మికులకు అధికారులకు ప్రత్యేకంగా ప్రశంసిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎక్సైజ్ సీఐ ఎం. శిరీష, ఎస్ఐ లు జీవన్ రెడ్డి, పావని కానిస్టేబుల్ లు సంతోష్ కృష్ణ, వనిత ,దిలీప్ పెద్దపల్లి గౌడ సంఘం అధ్యక్షులు కొమురయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు .

## జాతీయ రహదారి భూసేకరణ పూర్తి పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### - పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్

**సూర్య మంథని**



వరంగల్ మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ ప్రక్రియ పూర్తిచేసే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మంథని తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో జాతీయ రహదారి కోసం చేపట్టాల్సిన ,భూసేకరణ, పెండింగ్ ధరణి సమస్యలు , వివిధ సర్టిఫికెట్ల జారి మొదలగు అంశాల పై మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి హనుమా నాయక్ తో కలిసి రివ్యూనిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ మాట్లాడుతూ మండలంలో వరంగల్, మంచిర్యాల జాతీయ రహదారి నిర్మాణానికి అవసరమైన భూసేకరణ వేగవంతంగా పూర్తి చేయాలని, సంబంధిత రైతులు కలెక్టర్ వద్దకు ఆర్బిట్రేషన్ వచ్చే విధంగా చూడాలని, భూ సేకరణ పూర్తిచేసిన భూమిని వెంటనే జాతీయ రహదారుల అథారిటీకి అప్పగించాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను ప్రణాళిక ప్రకారం పరిష్కరించాలని, క్షేత్రస్థాయిలో అవసరమైన ధ్రువీకరణ చేపట్టి పెండింగ్ దరఖాస్తులు పూర్తి చేయాలని అన్నారు. మీసేవ కేంద్రాల ద్వారా వివిధ సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను సకాలంలో పరిశీలించి సంబంధిత సర్టిఫికెట్లు జారీ చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో వన మహోత్సవం కార్యక్రమం క్రింద అదనపు కలెక్టర్, ఆర్డీఓ మొక్కలు నాటారు. ఈ సమావేశంలో మంథని మండల తహసిల్దార్ రాజయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టీ షర్ట్స్, డ్రమ్స్ పంపిణీ

**సూర్య మంథని**



మంథని మండలం కన్నాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు టీషర్ట్స్ ,పాఠశాలకి డ్రమ్స్ ను మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమ సురేష్ రెడ్డి పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు నలమాసు హరి ప్రసాద్ అధ్యక్షతన జరిగిన ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమాదేవి - సురేష్ రెడ్డి హాజరై మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ఎదిగి ఈ పాఠశాలకు, గ్రామానికి, ఈ ప్రాంతానికి మంచి పేరు తేవాలని పేర్కొన్నారు. సుమారు 60 మంది విద్యార్థులకు అవసరం అయినా స్కూల్ పేరుతో ప్రింట్ అయిన టీ షర్ట్ లు కన్నాలకు చెందిన కావటి భూమయ్య కూతురు బోయిని స్వరూప-సమ్మయ్య (సింగపూర్)లు డొనేట్ చేశారు. అలాగే పెంద్రు సుమంత్ రెడ్డి, గుడిసె కేవల్, ఉడుత శ్రీనివాస్, బుదారపు సతీష్ లు డ్రమ్స్ డొనేట్ చేశారు. ఈ కార్యక్రమానికి అనుసంధానకర్తగా కన్నాల పూర్వ విద్యార్థి కావటి సందీప్ , డా. దొమ్మటి రవి పిఈటి లు వ్యవహరించారు. అనంతరం ఉపాధ్యాయులు,పూర్వ విద్యార్థులు చైర్ పర్సన్ పెంద్రి రమా సురేష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పొయిల రాజయ్య, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, ఏపీ రాజు, రాధిక, సావిత్రి, శ్రీలత, వెంకటేశ్వర్లు, సంపత్ లతో పాటు ప్రాథమిక పాఠశాల హెచ్.ఎం. మధు, పోషకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## నేత్రదానంతో మరొకరికి చూపు.

### - సదాశివ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి.

**సూర్య కాల్వశ్రీరాంపూర్**



నేత్రదానంతో మరొకరికి చూపు వస్తుందని సదాశివ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి అన్నారు. బుధవారం మండలంలోని మిర్జంపేట గ్రామానికి చెందిన రామిని తిరుపతమ్మ సంస్మరణ సభ జరిగింది. తిరుపతమ్మ కళ్ళను ఆమె కుమారులు సదాశయా ఫౌండేషన్ కు దానం చేశారు. ఈ సందర్భంగ మృతురాలి కుటుంబీకులను అభినందించి వారికి షీల్డ్ ప్రధానం చేశారు. ఈ సందర్భంగా భీష్మాచారి మాట్లాడుతూ ఈ దేశంలో కళ్ళు లేని వారు ఎందరో ప్రపంచాన్ని చూడలేకపోతున్నారని, వారికి చూపు ఇవ్వాలంటే కళ్లదానమునకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మధ్యకాలంలో జమ్మికుంటలో 8 మంది వైశ్యులు నేత్రదానం చేసి ఆదర్శంగా నిలిచారు అన్నారు. ఈ కార్యక్రమంలో సదాశివ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు నరహరి, బచ్చు శివకుమార్, చిదురాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## మళ్లీ ప్రారంభమైన గోదావరిఖని ఆర్టీసీ బస్సు

**సూర్య ముత్తారం**



ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్ గ్రామానికి మళ్లీ ప్రారంభమైన గోదావరిఖని బస్సు ప్రయాణం. గోదావరిఖని డిపో బస్సు అడవి శ్రీరాంపూర్ నుండి గోదావరిఖనికి వెళ్లే బస్సు గత కొన్ని రోజుల నుంచి అనివార్య కారణాలవల్ల బందు కావడం జరిగింది. ఈ సమస్యను గ్రామ ప్రజలు ముత్తారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొడ్డ బాలాజీ, అడవి శ్రీరాంపూర్ మాజీ తాజా ఎంపీటీసీ దొడ్డ గీతారాణి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు అడవి శ్రీరాంపూర్ బస్సు గతంలో లాగా నడపాలని ఆదేశించడంతో బుధవారం రోజు నుండి గతంలో ఏ సమయాల్లో బస్సు నడిచిందో అదే సమయంలో మళ్ళీ యధావిధిగా బస్సు నడుస్తుందని తెలిపారు. బస్సు పునరుద్ధరణకు కృషి చేసిన ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు కు దొడ్డ గీతా రాణి బాలాజీ లు అడవి శ్రీరాంపూర్ గ్రామ ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్జీ-3 &ఎ.పి.ఏ డివిజన్ ల ఉత్తమ ఉద్యోగులు వీరే

**సూర్య, సెంటినరీ కాలనీ**



78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆర్జీ-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల నుండి పలువురు ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగిందని ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి గుర్రం శ్రీహరి ఒక ప్రకటనలో తెలియజేశారు. కొత్తగూడెం లోని ప్రకాశం స్టేడియం నందు నిర్వహించు సింగోణి ప్రధాన వేడుకల్లో భాగంగా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరామ్ గారి చేతుల మీదుగా ప్రధానం చేయనున్న ఉత్తమ ఉద్యోగుల పురస్కారాలకు రామగుండం-3 ఏరియా నుండి ఓసీపీ-1 గనిలో ఇ.పీ ఆపరేటర్ గా పనిచేస్తున్న అబ్దుల్ రజాక్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుండి ఎ.ఎల్.పి. గనిలో ఫోర్ మెన్ గా పని చేస్తున్న బానోత్ కార్తీక్ ఎంపికయ్యారు. అదేవిధంగా సెంటినరీ కాలనీలోని జీఎం కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించు ఏరియా స్థాయి వేడుకల్లో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర. సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొప్పుల.వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రధానం చేయనున్న ఉత్తమ ఉద్యోగుల పురస్కారాలకు ఓసీపీ-1లో ఫోర్ మెన్ గా పనిచేస్తున్న టి.రాజాహరి, ఫిట్టర్ గా పనిచేస్తున్న దేవ వెంకటరెడ్డి, ఓసీపీ-2 లో ఇ.పీ.ఆపరేటర్ గా పనిచేస్తున్న పి.తిరుపతి, ఇ.పీ.హెల్పర్ గా పనిచేస్తున్న జి.కనకయ్య, ఏ.ఎల్.పి. గనిలో ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తున్న బి.కుమారస్వామి, టెండల్ గా పనిచేస్తున్న సయ్యద్ దస్తగిరి, సీ.హెచ్.పీ. లో వెల్డర్ గా పనిచేస్తున్న దొడ్ల శ్రీనివాస్ లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వీరికి జీఎంల తో పాటు పలువురు అధికారులు, ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.

## దేశభక్తితో ప్రతి విద్యార్థి మేలుగాలి

### -రామగిరి ఎస్.ఐ చంద్రకుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**




దేశభక్తితో ప్రతి విద్యార్థి మేలుగాలని రామగిరి ఎస్.ఐ పెట్టేం. చంద్రకుమార్ అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా 'హర్ ఘర్ తిరంగా'లో స్థానిక కృష్ణవేణి విద్యార్థుల భారీ ర్యాలీని బుధవారం ఆయన ప్రారంభించారు. భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోది పిలుపు మేరకు, స్థానిక రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు సెంటనరీ కాలని మార్కెట్ నుండి పాఠశాల వరకు 600 మంది విద్యార్థిని, విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు భారతీయత భావం, దేశభక్తి, మత సామరస్యం గురించి వివరించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బర్ల.శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గౌతంను పరామర్శించిన మాజీ ఎమ్మెల్సీ వెంకట్రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 టీబీజీకేఎస్ మాజీ ఉపాధ్యక్షులు గౌతం శంకరయ్యను సెంటినరీ కాలనీ లో బుధవారం మాజీ ఎమ్మెల్సీ బీ. వెంకట్రావు పరామర్శించారు. గౌతం తల్లి అమృతమ్మ గత నెల 30న మృతిచెందారు. ఈ కార్యక్రమములో నాయకులు బి.శంకర్ నాయక్,పర్శ భక్కయ్య,జక్కుల దామోదర్ రావు,కాసు అనిల్ కుమార్,సతీష్ రెడ్డి,కాజా రహంతుల్లా, ఎం. భాస్కర్, పాల్గొనడ జరిగింది.

# అనారోగ్య సమస్యలతో బాధపడే వారికి అండగా ఉంటా

## బాధిత కుటుంబాలకు భరోసా సీఎంఆర్ఎఫ్ చెక్కులు-హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**సూర్య, వీణవంక**

హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రజలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు ఎదురైన వారికి అండగా ఉండేందుకు సిద్ధంగా ఉన్నానని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం వీణవంక మండలంలోని మామిడాలపల్లి, ఇప్పలపల్లి, చల్లూరు, నర్సింగాపూర్, వల్భాపూర్, కనగర్తి, బేతిగల్, కిష్టంపేట, లక్ష్మక్కపల్లి గ్రామాలలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కారణాలు వల్ల అనారోగ్యంతో చికిత్స పొందిన బాధిత కుటుంబాలకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల ద్వారా కొంత భరోసాగా ఉంటుందని అన్నారు. సీఎంఆర్ఎఫ్



చెక్కులు కాకుండా అనారోగ్యంతో బాధపడుతున్న వారందరికి ప్రభుత్వం చొరవ తీసుకొని ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రులతో సంబ ంధం లేకుండా ఎక్కడైనా సరే పూర్తిస్థాయిలో ఉచిత వైద్యాన్ని అందిస్తే బాగుం టుందని అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలంతా ఎల్లప్పుడు ఆరోగ్యంతో ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. ఎమ్మెల్యే దంపతులు శాలిని కౌశిక్ రెడ్డిలు స్వయంగా గడపగడపకు తిరుగుతూ చెక్కుల పంపిణీ చేసి, వారి ఆరోగ్య పరిస్థితిలో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వాల బాలకిషన్, ఎంపీపీ రేణుక, తిరుపతి రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలతో పాటు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

**సూర్య చిగురు మామిడి**



మండలంలోని రేకొండ గ్రామంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హెూప్, సుసన్న ఫౌండేషన్, శ్రీనివాస విజన్ సెంటర్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించిందనీ సామాజిక వేత్త తిప్పారపు శ్రీనివాస్ తెలిపారు. ఈ వైద్య శిబిరంలో 327 మందికి ఉచితంగా బీపి,షుగర్, ఇ సి జి,ఎక్స్-రే, కంటి పరీక్షలు చేసి అద్దాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ వైద్య శిబిరానికి జన్నాపురెడ్డి సురేందర్ రెడ్డి హాజరై సందర్శించి వైద్య పరీక్షలు చేసుకొని వైద్య బృందాన్ని అభినందించారు. శిబిరంలో క్యాంపు కోఆర్డినేటర్ జయరాజు, తోటపల్లి ఎలీషా, కార్యదర్శి అజయ్ కుమార్, తాజా మాజీ సర్పంచ్ పిట్టల రజిత - శ్రీనివాస్ ,ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతి,డాక్టర్స్ వాణి ,భారత్, అజయ్, మనోజ్ఞ , సంపత్,సౌజన్య ,ఆశ్రయం పారామెడికల్ స్టాఫ్ల్యాబ్ టెక్నీషియన్స్ కుసుమ ఫార్మసిస్ట్ స్వామి, సమూయేలు, నరసింహ,సన బేగం, రవి, సుబ్రహ్మణ్యం, చెంచాల రవి, తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే మేడిపల్లి

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలంలోని వివిధ గ్రామాలకి చెందిన 18 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను చొప్పదండి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం శాసనసభ్యులు డా. మేడిపల్లి సత్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదింటి ఆడ బిడ్డల పెళ్లిళ్లకు అప్పులు చేయవద్దని 2013లో అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి 50 వేల నూట పదహారు రూపాయలతో ఈ పతకం ప్రారంభించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూమారెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి,తహసీల్దార్ నవీన్ కుమార్,పెరుమాళ్ళ గంగయ్య గౌడ్,కొట్టె అశోక్,మునిగాల సుధాకర్ గౌడ్,మునిగాల చందు,కడారి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు శ్రద్ధతో చదివి మంచి పేరు తేవాలి

**-వి. ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్:**



ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలు ఉపాధ్యాయులు చెప్పినవి శ్రద్ధగా విని చక్కగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని హుజురాబాద్ నియోజ కవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. బుధవారం హుజురాబాద్ పట్టణంలోని జిల్లా పరిషత్ సెకండరీ బాలికల పాఠశాలలో వాటర్ ప్యూరిఫైయర్ ను ఆయన ప్రారంభించారు. తన తాత స్వర్గీయ వి. రాజేశ్వరరావు స్మారకార్థం పాఠశాలకు ప్యూరిఫైయర్ ప్రణవ్ బాబు అందించారు. కాగా బుధవారం దానిని ఆయన ప్రారంభించారు. అనంతరం పిల్లలతో మాట్లాడుతూ నిరుపేదలైన పిల్లలకు తాగునీటికి ఇబ్బంది రాకూడదనే ఉద్దేశంతో తాను ప్యూరిఫైయర్ ను అందజేశానని అన్నారు. ఉపాధ్యాయులు చెప్పినది విని మంచి మార్కులు ఈ ఏడాది తీసుకొని వస్తే పాఠశాలకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తానని ఆయన అన్నారు. నూతన భవనం విషయంలో ప్రభుత్వం నుండి నిధులు వచ్చేలా ప్రయత్నిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బొరగాల తిరుమల, కాంగ్రెస్ నాయకులు సొల్లు బాబు, కొలిపాక శంకర్, కొల్లూరు కిరణ్, ఏం. రాజు, ఎర్ర రవీందర్, అప్సర్, ఉపాధ్యాయులు సొల్లు సారయ్య, ఈశ్వర్ రెడ్డి, మారుతి, ప్రసాద్, స్వామి రావు, రాములు, ఆసియా, శుక్ల అవస్తి, కందుకూరి శోభారాణి, నందం, రోజా రాణి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికి నేనున్నా

**సూర్య, వీణవంక**



గ్రామంలో ఏ సమస్య ఉన్నా నేన్నానంటూ ముందుకు వచ్చి తమ వంతుగా గ్రామ అభివృద్ధిలో భాగస్వామి అవుతూ ఆదర్శంగా నిలుస్తున్నాడు.. వీణవంక మండలం బేతిగల్ గ్రామానికి చెందిన గొట్టే పుల్లయ్య. తనకు ఊరు మీద మమకారంతో తమ వంతుగా సాయం చేస్తూ పలువురి మన్ననలు అందుకుంటున్నాడు. ఇటీవల కురిసిన వర్షాల వల్ల బేతిగల్ జడ్పీహెచ్ఎస్ హైస్కూల్ దారి బురద మాయం కాగా విద్యార్థులు నడవడానికి ఇబ్బంది పడుతున్నారు. దీంతో గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగి గొట్టే పుల్లయ్య తన సొంత ఖర్చులతో హుజురాబాద్ నుంచి మొరం తెప్పించి పాఠశాల దారిలో అదే విధంగా అంగన్ వాడి కేంద్రం వద్ద పోయించాడు. గ్రామంలో ఎక్కడ బురుద ఉన్నా స్వంత ఖర్చులతో మొరం తెప్పించి పోయిస్తానని పుల్లయ్య తెలిపాడు. పంట పొలాలకు వెళ్లే దారిలో బురద మాయంతో కూలీలు, రైతులు ఇబ్బంది పడుతుండగా ఆ దారిలో మొరం పోస్తాను అని మాట ఇచ్చారు. ప్రజల సహకారంతో గ్రామంలో నా వంతు సహాయంగా ముందుకు వస్తున్నానని అన్నారు. గ్రామంలో పుల్లయ్య చేస్తున్న మంచి పనిని చూసి గ్రామస్తులు అభినందిస్తున్నారు.

## మురుగు కాల్వలో వ తుంగ చెట్ల పూడిక తీత

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేటలోని గొల్లవాడలో గల మురుగునీటి కాల్వలో తుంగ చెట్లు ఇతర పిచ్చి మొక్కలు పెరిగి దోమలకు ఆవాసంగా మారి కుమ్మరివాడ గొల్లవాడాలోని ప్రజలు జ్వరాల భారిన పడ్డారు. దీంతో గ్రామస్తుడు దాసరి శివ స్థానిక పంచాయతీ కార్యదర్శి రత్నాకర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లడంతో బుధవారం జేసీబీతో మురుగునీటి కాల్వలో పెరిగిన చెట్లను తొలగించారు. దీనిపై ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## తాటికంటి భూమయ్య చూపు సజీవం

**-నేత్రదానంతో ఇద్దరికి చూపు**

**సూర్య, జమ్మికుంట రూరల్:**



జమ్మికుంట మండలం మోత్కులగూడెంకు చెందిన తాటికంటి భూమయ్య (68) మంగళవారం మృతి చెందారు. సదాశయ ఫౌండేషన్ ప్రతినిధి డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు నేత్రదానంపై అవగాహన కల్పించగా, కుటుంబ సభ్యులు ఒప్పుకోవడంతో సదాశయ ఫౌండేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు నరహరి ఆధ్వర్యంలో వరంగల్ ఎల్వీపి టెక్నీషియన్ నరేందర్ సహకారంతో కార్నియాలు సేకరణ చేసి హైదరాబాద్ ఎల్వీపి ఐ బ్యాంక్ కు పంపించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన భార్య లక్ష్మి, కుమారుడు, కోడలు తాటికంటి అశోక్ - శ్యామల లకు, కూతుర్లు, అల్లుండ్లు నాంపెల్లి రమ - సుమన్, ఇజ్జగిరి శిరీష - అనిల్ లకు, సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, తాటికంటి మల్లేశం, ఇజ్జగిరి సాంబయ్య, కనకయ్య లకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, ముఖ్య సలహాదారులు నూక రమేష్, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా అధ్యక్షుడు నరహరి, లగిశెట్టి చంద్రమౌళి, బంధు మిత్రులు అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

## యువతి, యువకులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలి

**-రూరల్ సీఐ కోరే కిషోర్**

**సూర్య, వీణవంక:**



వీణవంక మండల పరిధిలోని యువతి, యువకులు డ్రగ్స్కు దూరంగా ఉండి సన్మార్గంలో నడిచి దేశ భవిష్యత్తుకు తోడ్పడాలని జమ్మికుంట రూరల్ సీఐ కోరే కిషోర్ ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. బుధవారం వీణవంక మండల పరిధిలో గల హైస్కూల్ లో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు డ్రగ్స్ వాడకం వల్ల కలిగే నష్టాలు, నివారణ ఉపాయాలు అనే అంశం పై కరీంనగర్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వీణవంక పోలీసుల ఆధ్వర్యములో వ్యాసరచన పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలైన ఎన్. నిఖిత చల్లూరు హైస్కూల్, జి. అభివర్ధన్ ఘన్ముకుల, హర్షిత మోడల్ స్కూల్, వైష్ణవి మామిడాల పల్లి విద్యార్థులకు సీఐ కిషోర్, ఎస్ఐ తోట తిరుపతి లు బహుమతులు ప్రదానం చేశారు.

## జాతీయ పతాకాల అందజేత

**సూర్య, హుజురాబాద్**



హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం హుజురాబాద్ పట్టణంలోని పలు వార్డుల్లో బీజేపీ నాయకులు జాతీయ పతాకాలను ప్రజలకు అందజేశారు. దేశభక్తితో జాతీయ జెండాను ప్రతి ఇంటిపై ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ గంగిశెట్టి ప్రభాకర్, పట్టణ అధ్యక్షులు గంగిశెట్టి రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి తుర్పాటి రాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పోతుల సంజీవ్, కొండల్ రెడ్డి, దేవేంద్ర, నరాల రాజశేఖర్, తాళ్లపల్లి హరీష్, క్యాస వెంకటేష్, పర్థం రాము, పర్థం అనిల్, తుర్పాటి సురేష్, గంధం వెంకటేష్, పర్థం విజయ్, పురాణం రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా తిరంగా ర్యాలీ బిజెపి మండల శాఖ అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి ఆధ్వర్యంలో కాలేజీ విద్యార్థులు, స్కూల్ విద్యార్థులు, జాతీయవాదులు, యువకులు, దేశభక్తులందరూ కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు విద్యాసాగర్ రెడ్డి, పుప్పాల రఘు, జిల్లా కార్యదర్శి నరసింహా రాజు, అసెంబ్లీ కన్వీనర్ గౌతమ్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు నరేష్, సీనియర్ నాయకులు పెద్దిమల్లారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్, ఉపాధ్యక్షులు రవీందర్, భాస్కర్, గోవిందరెడ్డి, ఓబిసి మోర్చా అధ్యక్షులు ఎల్లా గౌడ్, కనకం మధునయ్య, శక్తి కేంద్ర ఇంచార్జీలు వీరస్వామి, శ్రీనివాస్, వెంకటేష్, దేవేందర్ రెడ్డి, రవీందర్, నాయకులు వెంకటేష్, కుమార్, సమ్మయ్య, కొమురయ్య, రాజు, మల్లేష్, శ్రీనివాస్, వీరేశం, ఎల్లయ్య, బూత్ అధ్యక్షులు శ్రీనివాస్, రాకేష్, శివ, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, శ్రీను, సంతోష్, యువ నాయకులు నవీన్, హరీష్, శివ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలకు సీమంతం

**సూర్య, హుజురాబాద్**



అమ్మ భగవాన్ జన్మదినం పురస్కరించుకొని బుధవారం హుజు రాబాద్ పట్టణంలోని మామిండ్లవాడ అంగన్ వాడి కేంద్రం లో గర్భిణీ స్త్రీలకు సీమంతం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గందె రాధిక, కౌన్సిలర్లు కల్లేపల్లి రమాదేవి, మారేపల్లి సుశీల, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జరీనా, అంగన్ వాడి సిడిపిఓ సుగుణ, సూపర్ వైజర్లు రాజశ్రీ, టీచర్లు జ్యోతి, ఫాతిమా, అంజలి, కల్కి భగవాన్ సేవా సంఘం సభ్యులు పత్తి తిరుపతి రెడ్డి, కంకణాల కొమురయ్య, పాకాల కిషన్ రెడ్డి, బండారి అంగయ్య, బూర్ల సమ్మయ్య, ఉతికే ఓదేలు, బేతి కొమురారెడ్డి, శ్రీనివాస్, పాకాల లక్ష్మి, బూర్ల విజయ తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ ను సన్మానించిన ప్రజా సంఘాల నాయకులు

**సూర్య, హుజురాబాద్**

హుజురాబాద్ నూతన తహశీల్దార్ కోడెం కనకయ్య ను బుధవారం మర్యాదపూర్వకంగా కలుసుకొని ప్రజా సంఘాల నాయకులు సన్మానించారు. మండల ప్రజలకు సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ జిల్లా కన్వీనర్ గూడూరి స్వామి రెడ్డి (లోక్ సత్తా), చందుపట్ల జనార్ధన్, తులసి లక్ష్మణ మూర్తి, ఎమ్మార్పీఎస్ నాయకులు మారేపల్లి శ్రీనివాస్, కోటోజు జ్యోతి రాణి, మానవ వికాస వేదిక రాష్ట్ర నాయకులు రొంటాల బుచ్చయ్య, ఇమ్మడి కొమురయ్య, ఇమ్మడి నాగేశ్వరావు, ఇమ్మడి ప్రణయ్ పాల్గొన్నారు.

# హెల్మెట్ ధరించండి...ప్రాణాలను కాపాడుకోండి..!

**- రోడ్డు భద్రత అందరి బాధ్యత. - రహదారిపై నిర్లక్ష్యం నిండు ప్రాణాలకు ప్రమాదం.**

**- యువత హెల్మెట్ ధరించక జరిగే ప్రమాదాలే ఎక్కువ - శోక సముద్రంలో కుటుంబాలు.**

**సూర్య గంభీరావుపేట 01**

వాహనదారుల నిర్లక్ష్యం కారణంగా ప్రతినిత్యం రహదారి ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. రోడ్డు ప్రమాదాలలో ఏట వేలాది మంది మరణిస్తూ ఉండటంతో వారి కుటుంబాలలో తీరని విషాదం నెలకొంటుంది. రహదారులు ప్రతినిత్యం రక్తసిక్తం అవుతూనే ఉన్నాయి. వాహనం అదుపుతప్పడం సెల్ ఫోన్ మాట్లాడుతూ నడపడం ముఖ్యంగా వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం కార్లలో సీటు బెల్టు పెట్టుకోకపోవడం ప్రమాదాలకు కారణం. చిన్నపాటి నిర్లక్ష్యం ఎం కాదులే అన్న ధోరణి. నిండు ప్రాణాలను బలిగొంటోంది. పోలీసులు ప్రతిరోజు వాహన తనిఖీలు నిర్వహిస్తూనే ఉన్నారు. అయినా ఈ ప్రమాదాలకు అడ్డుకట్ట పడటం లేదు.



### -హెల్మెట్ ధరించకపోవడంతో ఎక్కువగా ప్రమాదాలు..

దాదాపు సగం మంది ద్విచక్ర వాహనదారులే హెల్మెట్ ధరించకపోవడం వలన రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కొందరు మరణించగా మరి కొంతమంది గాయాలపాలు అవుతున్నారు. వాహనదారులు అప్రమత్తంగా ఉండటం ప్రమాదం జరిగితే కుటుంబం రోడ్డున పడుతుందన్న స్పృహ ముఖ్యం. హెల్మెట్ ధరించడం వంటి చిన్నపాటి జాగ్రత్తలు తీసుకున్న విలువైన ప్రాణాలను కాపాడుకునే అవకాశం ఉంటుంది. వాహనాలు నడిపేటప్పుడు సెల్ ఫోన్ మాట్లాడకుండా ఉండడం అత్యవసరమైతే రాత్రిపూట వాహనం నడపకపోవడం అలాంటి పరిస్థితుల్లో నిద్ర వస్తే కాసేపు ఆగిన తర్వాత ప్రయాణం సాగించడం వంటివి ఎవరికి వారు తప్పనిసరిగా పాటించాల్సిన జాగ్రత్తలు. వీటి పట్ల విస్తృత అవగాహన కల్పించి ట్రాఫిక్ నిబంధనలు కట్టిన తరం చేస్తే రహదారి ప్రమాదాలను చాలావరకు నియంత్రించవచ్చు.



### వాహనదారులు విధిగా నియమాలు పాటించాలి



ద్విచక్ర వాహనదారులు ముఖ్యంగా హెల్మెట్ ధరించకపోవడంతోనే ప్రాణాలు కోల్పోతు న్నారు. ఇటీవల జరిగిన ప్రమాదాలకు మానవ తప్పిదాలే ప్రధాన కారణం. మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జైలు శిక్ష పడేలా కఠిన చర్యలు తీసుకుంటున్నాం. పోలీస్ కళాజాత బృంద ంతో పాటు గ్రామానికి పోలీస్ కానిస్టేబుల్ నియమించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. ప్రజలు నిర్లక్ష్యం వీడి ప్రాణాలను రక్షించుకోవాలి

**-ఎస్ ఐ,బి.రామ్మోహన్ గంభీరావుపేట**

# రేపు పొత్తూరు లో జిల్లా సిపిఐ కౌన్సిల్ సమావేశం

**- సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు. - సిపిఐ కేంద్ర కార్యవర్గ సభ్యులు చాడా రాక**

**సూర్య, ఇల్లంతకుంట**

రేపు (శుక్రవారం) మండలంలోని పోత్తురు గ్రామంలోని శ్రీ శేషాద్రి గార్డెన్ లో సిపిఐ జిల్లా పార్టీ నిర్మాణ కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించతలపెట్టినట్లు రాజన్న సిరిసిల్ల సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు బుధవారం విలేఖరుల సమావేశంలో తెలిపారు. ముఖ్య అతిథిగా కేంద్ర కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేణి శంకర్ లు హాజరువుతున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ఈ సమావేశం లో చర్చ, వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం పై ప్రజా పోరాటలు నిర్మించాలనే ఉద్దేశ్యంతో సమావేశం నిర్వహించతలపెట్టినట్లు వివరించారు. జిల్లా నలుమూలల నుండి 300 మంది కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు



పాల్గొనడమే కాకుండా, గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం జిల్లాలో పది వేల ఎకరాల పేదల భూములను గుంజుకొని డబల్ బెడ్ రూములు, హరితహారం వైకుంతధామాలు డంపింగ్ యార్డకు తీసుకున్నారని ఈ భూములన్నీ నిరుపేద దళిత పేదల వర్గాలకు సంబంధించిన భూములు ఆ భూములకు ఇప్పటి వరకు ఎలాంటి పరిహారం ఇవ్వకపోగా పేదలందరిని రోడ్ల మీద వేసిన పరిస్థితి మనకు కనిపిస్తున్నదని విమర్శించారు. అలాంటి భూములన్నిటికీ బేషరతుగా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టాలిచి తిరిగి వారి భూములు వారికి ఇవ్వాలని తీర్మానం చేయనున్నట్లు, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతు ఆత్మహత్యలను ఆపాలని, రైతు రుణమాఫీని చేయాలని, రూ.లు 500 బోనస్, గ్రామాల్లో నిర్మించబడ్డ మూడు వేల డబల్ బెడ్ రూమ్ లను అర్హత కలిగిన వాళ్ళందరికీ పంచాలని, మిడ్ మానేరు భూములు పోయిన అర్హత కలిగిన నిర్వాసితులందరికీ డబల్ బెడ్ రూమ్ లు కట్టివ్వాలని ,ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలని యువతి యువకులకు ఇవ్వాల్సిన జీవన భృతిని తక్షణమే చెల్లించాలని, పెన్షన్లు వెంటనే ఇవ్వాలనే తదితర అంశాల పైన చర్చించి తగు నిర్ణయాలు చేసి భవిష్యత్తు పోరాటాన్ని రూపొందించుకోబోతున్నామని తెలిపాం ు. ఈ సమావేశం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మంద సుదర్శన్, మీసం లక్ష్మణ్, తాండ్ర ఎల్లయ్య, దొమ్మాటి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పంద్రాగస్టు వేడుకలకు ప్రభుత్వ విప్ ఆది

**- రుద్రంగి బిడ్డకు దక్కిన సముచిత గౌరవం - స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆది**

**సూర్య రుద్రంగి**

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నేడు జరగనున్న స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ పాల్గొంటారని రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో స్వగ్రామైన రుద్రంగి గ్రామస్తులు వర్షం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో గురువారం జరిగే వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని జెండా ఆవిష్కరించనున్నారు. పోలీస్ గౌరవ వందన స్వీకరించి, రాష్ట్ర, జిల్లా అభివృద్ధిపై ప్రసంగించనున్నారు. కాగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మారుమూల గ్రామమైన రుద్రంగి బిడ్డ ఇప్పటికే పలు పదవుల బాధ్యతలు చేపట్టి మంచి ఖ్యాతి గడించారు. ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యే గెలుపొందగా, జిల్లా కేంద్రంలో పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొని జెండా ఆవిష్కరించడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆది శ్రీనివాస్ ను ప్రభుత్వ విప్ ను చేశారు.



తమ గ్రామ బిడ్డ ఎంతో ఓపిక, పట్టుదలతో ప్రజా సమస్యలపై పోరాడి, ఉన్నత స్థానానికి ఎదగడం తమకు గర్వకా రణంగా ఉందని, రానున్న రోజుల్లో ఆది శ్రీనివాస్ మరిన్ని ఉన్నత మైన పదవులు చేపట్టి రుద్రంగి మండలంతో పాటు వేములవాడ నియోజక వర్గాన్నీ, జిల్లాను అన్నిరంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్లాలని, రాష్ట్రంలోనే గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలకు మైక్ సౌండ్ సిస్టమ్ వితరణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పట్టణంలోని వెంకంపేట మండల ప్రజా పరిషత్ పాఠశాలకు 36వ వార్డు కౌన్సిలర్ కల్లూరి రాజు ఆధ్వర్యంలో కొక్కుల నర్సయ్య ప్రభుత్వ పాఠశాలకు 12,000 రూపాయల విలువ గల మైక్ సౌండ్ సిస్టంను అందజేశారు. ఈ సందర్భంగా కల్లూరి రాజు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు మైక్ సౌండ్ సిస్టం ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని దీనిని వితరణ చేసిన కొక్కుల నరసయ్యకి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు మోర దామోదర్, ఉపాధ్యాయులు గడ్డం వెంకటేష్, ఎర్రం మల్లయ్య, గాజుల నర్సయ్య, కోడూరి మల్లేశం, గోక అశోక్, గోక సురేష్, జగిత్యాల మల్లేశం విద్యార్థులు పాల్గొన్నారు.

## పిఎస్ విద్యార్థులకు మాజీ సర్పంచ్ టై,బెల్టులు వితరణ

**సూర్య, ఇల్లంతకుంట**



మండలంలోని కందికట్కూరు గ్రామంలోని (అంబేద్కర్ నగర్) ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు టై, బెల్టులను తాజా, మాజీ సర్పంచ్ ముత్యం అమర్ గౌడ్ వితరణ గా బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ రెడ్డి, తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘాల రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ సావనపెల్లి రాకేష్, మాజీ సర్పంచ్ బిగుల్ల వనిత - తిరుపతి, పాఠశాల మాజీ చైర్మన్ సావనపెల్లి పర్శరాములు, అంబేద్కర్ సంఘ అధ్యక్షులు బిగుల్ల కృష్ణ, కోశాధికారి మంకాళి మల్లికార్జున్, సీనియర్ నాయకులు, బిగుల్ల పర్శరాములు, బత్తిని శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## రహీంఖాన్ పేట మోడల్ స్కూల్లో ఘనంగా ఫ్రెషర్స్ డే.

**సూర్య, ఇల్లంతకుంట**




మండలం లోని రహీంఖాన్ పేట లోని మోడల్ స్కూల్లో నూతనంగా 6 వ తరగతి నుండీ ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం లో ప్రవేశ విద్యార్థులు, సీనియర్స్ ఉత్సాహం గా, ఉల్లాసంగా పాల్గొని ఫ్రెషర్స్ డే ఘనంగా జరుపుకున్నారు. తోలుత ఉపాధ్యాయ బృందాన్ని శాలువాలతో సన్మానించి ఉపాధ్యాయుల పట్ల తమ కృతజ్ఞతలు తెలిపారు. 2023-24 ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు వల్లంపట్ల గ్రామానికి చెందిన శ్రీ కట్టనర్సింహా రెడ్డి ఒక్కొక్కరికి నగదు రూ.1116/- చొప్పున బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మధుకర్ మాట్లాడుతూ పాఠశాల స్థాపించిన 2013 నుండి ప్రతీ సంవత్సరం అనేక విషయాలలో ఉత్తమ ఫలితాలు పాఠశాల విద్యార్థులు సాధిస్తున్నారని, ఈ సంవత్సరం కూడా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ఆట పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ దేవరాజం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్‌పర్సన్ గాదె స్వప్న, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కార్మికులకు 11వ పిఆర్సిని అమలు చేయాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**

మున్సిపల్ కార్మికులకు 11వ పిఆర్సి ఏరియాస్ వేతనాలను వెంటనే చెల్లించాలని కోరుతూ సిరిసిల్ల ఏఐటీయూసీ కార్మిక భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు అజ్జి వేణు, ప్రధాన కార్యదర్శి కడారి రాములు కోరారు. వారు మాట్లాడుతూ సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కార్మికులకు అందించాల్సిన 11వ పిఆర్సి ప్రకారం ఏరియాస్ ఐదు నెలల బకాయి వేతనాలను వెంటనే విడుదల చేయాలని అన్నారు. కార్మికులకు కనీస వేతనం 26 వేలు, కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ 25 లక్షల ప్రమాద బీమా, హెల్త్ కార్డులను, వారాంతపు సెలవును పూర్తి రోజుగా గుర్తించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో నర్సింగోజి, మారుతి తదితరులు పాల్గొన్నారు.



# డెంగ్యూ, అనిమియా అప్రమత్తంగా ఉండాలి

**- ఆసుపత్రిలో చికిత్స ఎలా ఉందంటు పేషెంట్ల ద్వారా వాకబు చేసిన కలెక్టర్ - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**- మానకొండూర్ జడ్ పి హెచ్ ఎస్ బాలుర పాఠశాల, పీహెచ్‌సీని పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే**

**- పిల్లలతో మధ్యాహ్నభోజనాన్ని తిన్న జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలో డెంగ్యూ, అనిమియా వంటి వ్యాధులు ప్రబలకుండా జిల్లా వైద్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు.బుధవారం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పితి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో డెంగ్యూ, అనిమియా వంటి వ్యాధులు ప్రబలకుండా వైద్యశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓ పి రిజిస్ట్రేషన్ మొదలు కొని జనరల్ వార్డు, బ్లడ్ బ్యాంక్ వరకు ప్రతి విభాగాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి రోజు నిర్వహించే వైద్య పరీక్షలను పరిశీలించాలని, డెంగ్యూ వంటి జ్వరాలను దృష్టిలో పెట్టుకొని అవసరమైన రక్తాన్ని బ్లడ్ బ్యాంకుల్లో ముందుగానే అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న వారి వివరాలు, వారి కేస్ షీట్లు పరిశీలించారు. అనంతరం ఫిర్దోస్, సమత లను కలెక్టర్ పలకరిస్తూ, ఆస్పత్రిలో ఎందుకు చేరారు, ఆరోగ్య పరిస్థితులు తెలుసుకోవడం తో పాటు అందిస్తున్న వైద్యం గురించి వివరాలను వాకబు చేశారు. పేషెంట్ ల బంధువులు చిన్నపిల్లలను ఆసుపత్రి వరండాలో పడుకోబెట్టడం, ఆసుపత్రులకు తీసుకురావడం వంటివి చేయకూడదని, తద్వారా వారు కూడా వ్యాధుల బారిన పడే ప్రమాదముందని హెచ్చరించారు. జనరల్ వార్డులు, ఆసుపత్రి ప్రాంతాల్లో సీజనల్ వ్యాధులు, తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి టివి, నోటీసు బోర్డుల ద్వారా అవగాహన కల్పించాలన్నారు. ఆసుపత్రిలో ఎక్కువ మంది జనం ఉన్నచోట బెంచీలను ఏర్పాటు చేయాలని, ఆసుపత్రిలోని ప్రతి అంతస్థులోని వార్డులలో మంచినీటిని అందుబాటులో ఉండాలని తెలిపారు. ప్రైవేటు ఆసుపత్రులలో డెంగ్యూ మొదలగు కేసులను నిర్ధారించి నట్లయితే ముందుగా ప్రభుత్వ ఆస్పత్రిలో కూడా పరీక్షలు నిర్వహించుకొని నిర్ధారించుకోవాలి ప్రజలకు తెలియజేయాలని సూచించారు.





**పి.హెచ్.సి. పాఠశాలల పరిశీలించిన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

మానకొండూర్ ఎమ్మెల్యే డాః కవ్వంపల్లి సత్యనారాయణ తో కలిసి జిల్లా కలెక్టర్ మానకొండుర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటాలని సూచించారు. డోర్ టూ డోర్ ఫీవర్ సర్వే వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో పరిశుభ్రత, మొక్కలను నాటే కార్యక్రమాలకు కార్యాచరణను సిద్ధం చేయాలని,



బీమాయోజన పథకాల గురించి శానిటేషన్, పంచాయతీ సిబ్బందికి తెలియజేయాలని సూచించారు. వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా నాటే మొక్కలకు పాలిథిన్ కవర్ లతో కాకుండా జూట్ బ్యాగులతో నాటాలన్నారు. జడ్ పి హెచ్ ఎస్ బాలుర పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏర్పాట్లను పరిశీలించి, పాఠశాలలో ల్యాబ్ లను ఏర్పాటు చేయాలని, పాఠశాల ఆవరణలో స్టడీ సర్కిల్ భవన నిర్మాణం కొరకు స్థలాన్ని పరిశీలించారు. అనంతరం తిమ్మాపూర్ ఎల్. ఎం.డి కాలనీ లోని మహాత్మ జ్యోతిబా పూలే పాఠశాలను సందర్శించి పాఠశాలలో తరగతుల నిర్వహణను పరిశీలించారు. పిల్లల్లో ఆలోచన శక్తి, జ్ఞాపక శక్తి ఎక్కువగా ఉంటాయి కాబట్టి వారు చదువుకోవడానికి వీలుగా పాఠశాలల్లో ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని తెలిపారు. చివరగా పాఠశాలలోని డైనింగ్ హాల్ ను పరిశీలించడం తో పాటు పిల్లలతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని తిన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా వైద్యాధికారి సుజాత, డిఆర్డిఓ శ్రీధర్, మెడికల్ సూపరింటెండెంట్ వీరారెడ్డి, మానకొండూర్, తిమ్మాపూర్ తహసీల్దార్లు రాజేశ్వరి, విజయ్, ఎంపిడిఓలు వరలక్ష్మి, విజయ్, యం పి ఓ కిరణ్ కుమార్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.




# బాలుడి కిడ్నాప్ కథ సుఖాంతం

**- 20 గంటల్లో ఛేదించిన పోలీసులు.**

**- బాలుడిని తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు**

**- వివరాలు వెల్లడించిన ఎస్పీ అశోక్ కుమార్**

**సూర్య మెట్‌పల్లి:-**

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి పోలీసులు రెండేళ్ల బాలుడి కిడ్నాప్ కేసును 20 గంటల్లో ఛేదించారు. బుధవారం మెట్ పల్లి కేంద్రంలోని డీఎస్పీ కార్యాలయంలో జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కిడ్నాప్ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మెట్‌పల్లి పట్టణ కేంద్రంలోని దుబ్బవాడలో నివసిస్తున్న లక్ష్మి, రాజుల రెండు సంవత్సరాల కుమారుడు శివను గుర్తు తెలియని దుండగులు ఎత్తుకెళ్లిన విషయం తెలిసిందే. సమాచారం అందుకున్నప్పటి నుండి కిడ్నాప్ కు గురైన బాలుడు కోసం 6 ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి సీసీ కెమెరా లను పరిశీలించి టెక్నాలజీ తో గాలింపు చర్యలు చేపట్టినట్లు ఎస్పీ తెలిపారు.కాగా ఇబ్రహీంపట్నం మండలం అమ్మక్కపేట గ్రామానికి చెందిన ఇస్లావత్ నగేష్ అనే నిందితుడిని నిర్ధారణకు వచ్చిన పోలీసులు యువకుడు మెట్ పల్లి పట్టణంలో నివాసం ఉంటున్నట్లు తెలిపారు. యువకుడు జల్సాల కోసం అలవాటు పడి బాలుడిని కిడ్నాప్ చేసి 1లక్ష 50 వేలకు విక్రయించేందుకు ఒప్పందం చేసుకొని ఈ కిడ్నాప్ కు పాల్పడ్డట్లు తమ విచారణలో నిందితుడు వెల్లడించినట్లు ఎస్పీ పేర్కొన్నారు.

**6 ప్రత్యేక పోలీసు బృందాలు...**

ఈ కిడ్నాప్ కేసుని చెందించేందుకు మెట్‌పల్లి డివిజన్ పోలీసులు 6 బృందాలుగా ఏర్పడి సీసీ ఫుటేజ్ లని పరిశీలిస్తూ నిందితుని ఆచూకీ కోసం వెతికి పట్టుకున్నట్లు చెప్పారు. ఆచూకీలభ్యమైన బాలుని కుటుంబ సభ్యులకు అప్పగించామన్నారు. డీఎస్పీ ఉమ మహేశ్వర్ రావ్ నేతృత్వంలో ఆరు పోలీస్ బృందాలుగా ఏర్పడి కిడ్నాప్ కేసు ఛేదించినట్లు ఎస్పీ తెలిపారు.ఈ సమావేశంలో మెట్‌పల్లి సీఐ నిరంజన్ రెడ్డి, కోరుట్ల సీఐ సురేష్, సీసీఎస్ సీఐ లక్ష్మి నారాయణ, మెట్‌పల్లి ఇబ్రహీంపట్నం, మల్లపూర్ ఎస్ఐలు చిరంజీవి, అనిల్, కిరణ్ కుమార్, రాజు, స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల తనిఖీ

**- మహిళలు ఆర్థిక స్వావలంబన శక్తిగా ఎదగాలి - మిల్క్ పార్లర్ ప్రారంభోత్సవంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**సూర్య ముత్తారం**

ముత్తారం మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష. ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొని మహిళలు ఆర్థిక స్వావలంబన శక్తిగా ఎదగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముత్తారం మండలంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ తో కలిసి విస్తృతంగా పర్యటించారు. మండలంలోని మైదంబండ గ్రామం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన అభివృద్ధి పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాలల్లోని తరగతి గదులలో విద్యాబోధనను తనిఖీ చేశారు. పాఠశాలల ప్రహరీ గోడ మరమ్మత్తులకు అవసరమైన అంచనాలను రూపొందించి ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జడ్పీహెచ్ఎస్ అడవి శ్రీరాంపూర్ పేరు గల టీ షర్ట్ లను విద్యార్థులకు కలెక్టర్ అందజేశారు.

**ముత్తారంలో శ్రీయాన్ మిల్క్ పార్లర్ ను ప్రారంభించిన కలెక్టర్**

ముత్తారం మండల కేంద్రంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద శ్రీ రాజమాత గ్రామ సంఘం ఆర్థిక సహాయంతో ఏర్పాటు చేసిన శ్రీయాన్ మిల్క్ పార్లర్ ను కలెక్టర్ శ్రీహర్ష ప్రారంభించారు. ఇందిరా మహిళా శక్తి జిల్లాలో 12 రకాల వివిధ వ్యాపార యూనిట్ల ఏర్పాటుకు మహిళలకు అవసరమైన సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తున్నామని, మహిళా సంఘాలచే మీ సేవ కేంద్రాలు ఆహార శుద్ధి కేంద్రాలు, పౌల్ట్రీ యూనిట్ మొదలగు వివిధ




వ్యాపార యూనిట్లు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద లక్షా తొంభై వేల రూపాయల ఋణంతో ముత్తారంలో మిల్క్ పార్లర్ ఏర్పాటు చేశామని, భుత్వం కల్పిస్తున్న వివిధ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు చొప్పరి సదానందం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొడ్డ బాలాజీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక రీచ్ ను పరిశీలించిన కలెక్టర్

**సూర్య ముత్తారం**

ముత్తారం మండలంలో ఖమ్మంపల్లి గ్రామంలో ఇటీవలే ప్రారంభించిన ఇసుక రీచ్ ను కలెక్టర్ కోయ శ్రీహర్ష పరిశీలించారు. కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రవీందర్ రాథోడ్, మైనింగ్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్, తహశీల్దార్ సుమన్, ముత్తారం ఎంపీడీవో జి.లలిత, మండల పంచాయతీ అధికారి బి కిరణ్, పంచాయతీ రాజ్ శాఖ అసిస్టెంట్ ఇంజనీర్ ఎం.వరలక్ష్మి, ఎడిఎం డి. పద్మ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయి

**- డాక్టర్లు వైద్యం బాగానే చేస్తున్నారా?**

**- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ**

**సూర్య వేములవాడ**



ఆసుపత్రిలో వైద్య సేవలు ఎలా ఉన్నాయి..? డాక్టర్లు, సిబ్బంది వైద్యం బాగానే చేస్తున్నారా? అంటూ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝూ స్వయంగా వైద్య చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడి వైద్య సేవల తీరుపై ఆరా తీశారు. బుధవారం వేములవాడ ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి, ఆసుపత్రి లోని అన్ని విభాగాలను, రోగులకు సేవలు అందిస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఔట్ పేషెంట్ విభాగాలను, ల్యాబ్, ఐపి వార్డు, ఫార్మసీ, పిడియాట్రిక్ వార్డు, ఐసీయూ, ఎం.ఐ.సీ.యూ. విభాగాలను పరిశీలించి, ప్రతి రోజూ ఎంత మంది పేషెంట్లు వస్తున్నారు? ఎంత మంది జ్వరంతో వస్తున్నారు? ఎంత మందికి పరీక్షలు చేస్తున్నారు? అనే వివరాలను ఆసుపత్రి పర్యవేక్షకులు డా.పెంచలయ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఐపి వార్డులో జ్వరంతో చికిత్స పొందుతున్న రోగులతో కలెక్టర్ స్వయంగా మాట్లాడి ఆసుపత్రిలో సేవలు ఎలా ఉన్నాయి అనే వివరాలను ఆరా తీశారు. ఎక్కడి నుంచి వచ్చారు, ఆసుపత్రికి వచ్చిన ఎన్ని రోజులు అవుతుంది అని ఆప్యాయంగా అడిగి తెలుసుకున్నారు. విష జ్వరాలు, డెంగ్యూ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ల్యాబ్, కంటి పరీక్షలు, దంత వైద్య, డీఈఐసీ విభాగాలను తనిఖీ చేశారు. ఉత్తమ వైద్య సేవలను అందించాలని కలెక్టర్ కోరారు. ఈ తనిఖీలో జిల్లా వైద్యాధికారి డా.వసంతరావు, పర్యవేక్షకులు డా.పెంచలయ్య, ఆర్ఎంఓ డా. సంతోష్ చారీ, డా.దీప్తి, డా.అనిల్, తదితరులు ఉన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో జాతీయ గీతాలాపన

**సూర్య-గోదావరిఖని**



పట్టణంలోని అడ్డగుంటపల్లి అబ్దుల్ కలాం విగ్రహం వద్ద బిజెపి జాతీయ అధ్యక్షులు నడ్డా సూచన మేరకు రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ఆదేశాల మేరకు బుధవారం సాయంత్రం ఆ పార్టీ శ్రేణులు జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ ఎస్సీ రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ పాల్గొని మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుంటూ కార్యక్రమాలు చేపట్టడం బిజెపి పార్టీకే సొంతమని అన్నారు. బావి భారత తరాలకు ఆ మహనీయుల స్ఫూర్తిని అందించేందుకు "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమాన్ని బిజెపి పార్టీకి తీసుకురావడం జరిగిందని, ప్రతి భారతీయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని వారి ఇంటిపైన జాతీయ జెండా ను ఎగరవేయాలని పిలుపునిచ్చారు. 60 సంవత్సరాలు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ స్వాతంత్ర సమరయోధులను మరిచిపోవడమే కాకుండా వారి గుర్తులు కూడా లేకుండా చేసిందని, భారతీయ జనతా పార్టీ వారిని స్మరించే కార్యక్రమాన్ని తీసుకోవడం జరిగిందని వివరించారు. ఆ మహనీయుల స్ఫూర్తిగా దేశాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రధాని నరేంద్ర మోడీ ఒక విజన్ తో ముందుకు వెళ్లడం జరుగుతుందని చెప్పారు. ఇంకా ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసిపేట శివాజీ, మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు సోమారపు లావణ్య అరుణ్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు జక్కుల నరహరి, పెద్దపల్లి రవీందర్, సుల్వ లక్ష్మి నరసయ్య, మూకిరి రాజు, మాదాసు సుధాకర్, పిడుగు కృష్ణ, సునీల్, సురేందర్, ఎత్తిరాజు సురేష్, అందే రాజ్ కుమార్, గోపగాని నవీన్ గౌడ్, మహేష్, పద్మ, డాక్టర్ లక్ష్మి వాణి, కుమ్మస్వామి, జనగామ శివరాం, గుర్రం సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షణ కవచం వినియోగించాలి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలోని కల్లుగీత కార్మికులు ప్రమాదాల నివారణకు కాటమయ్య రక్షణ కవచాన్ని వినియోగించాలని జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.మహిపాల్ రెడ్డి అన్నారు. పెద్దపెల్లి మండలంలోని పెద్ద కాలువల గ్రామంలో గీత కార్మికులకు, గౌడ కులస్తులకు కాటమయ్య రక్షణ కవచం వినియోగం పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి జి.అనిల్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ రాక్ మౌంటెన్ నిష్ణాతులైన శిక్షకుల ద్వారా కలుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని , దీని వినియోగం విధానం మెలుకువులను నేర్పించడం జరుగుతుందని అన్నారు. గీత కార్మి కులకు ఎలాంటి ప్రమాదాలు బారిన పడకుండా వారి వృత్తిని కొనసా గించేందుకు అవగాహన కల్పిస్తున్నామని, కాటమయ్య రక్షణ కవచం సురక్షిత పరికరం అని, దీని వల్ల చెట్టు ఎక్కే వారికి ప్రమాదం తగ్గుతుందని, సురక్షితమైన పని వాతావరణం ఏర్పడుతుందని అన్నారు. ఈ రోజు మొత్తం 35 మంది గీత కార్మికులకు శిక్షణ అందించామని, ఇందులో పాల్గొనేందుకు ఆసక్తి చూపించిన గీత కార్మికులకు అధికారులకు ప్రత్యేకంగా ప్రశంసి స్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎక్సైజ్ సీఐ ఎం. శిరీష, ఎస్ఐ లు జీవన్ రెడ్డి, పావని కానిస్టేబుల్ లు సంతోష్ కృష్ణ, వనిత ,దిలీప్ పెద్దపల్లి గౌడ సంఘం అధ్యక్షులు కొమురయ్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మోదీ తోనే అగ్రదేశంగా భారత దేశం

**-బీజేపీ జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల చల్లా**

**సూర్య, సెంటినరీ కాలనీ 09**



దేశ ప్రధాని నరేంద్ర మోదీ తోనే అగ్రదేశంగా భారత దేశం ఎదిగి ఒదని పెద్దపెల్లి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి, కాటారం సింగిల్ విండో చైర్మన్ సీనియర్ బీజేపీ నాయకులు చల్లా నారాయణరెడ్డి అన్నారు. హర్ ఘర్ తిరంగ్ భారీ ర్యాలీలో జాతీయ జెండాతో కిలోమీటర్ దూరం వరకు వెయ్యి మంది పిల్లలతో, బీజేపీ ఆధ్వర్యంలో ర్యాలీ జరిగింది. రామగిరి మండల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హర్ గర్ తీరంగ్ కార్యక్రమాన్ని దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు ఈ యొక్క కార్యక్రమం సెంటినరీ కాలనీలో తెలంగాణ చౌరస్తా నుండి మార్కెట్ రోడ్డు చౌరస్తా వరకు 1000 మీటర్ల జాతీయ జెండాతో స్కూల్ పిల్లలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్రం ఏర్పడి 78 సంవత్సరాల అయిన సందర్భంగా పోరాటంలో అమరులైన వారి నీ స్మరించుకుంటూ ప్రతి ఒక్కరిలో జాతీయ భావాలు పెంచుకోవాలని కోరారు. ఈరోజు భారతదేశం పటిష్టమైన నాయకత్వంలో గత పది సంవత్సరాలుగా ప్రపంచంలోనే అగ్ర దేశంగా నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో నే అన్నారు. ఇంత పెద్ద కార్యక్రమం నిర్వహించడం వల్ల ప్రతి ఒక్కరికి జాతీయ భావాలు ఏర్పడతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో అసెంబ్లీ కన్వీనర్ మల్క. మోహన్ రావు, రామగిరి మండల పార్టీ అధ్యక్షుడు మొలుమురి శ్రీనివాస్, భాస్కర్ రెడ్డి, సెంటనరీ కాలనీ పట్టణ అధ్యక్షుడు తీగల శ్రీధర్,ఇరుగురాల సంపత్,మెరుగు శ్రీకాంత్, కందుల రమేష్,కమలాకార్ రొడ్డ విజయ్, సందీప్,శంకర్, వాణి సెకండరి స్కూల్,ప్రగతి, కృష్ణవేణి విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మోకాలి కీలు మార్పిడి శస్త్రచికిత్స విజయవంతం

**సూర్య-గోదావరిఖని**



పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఒక మహిళకు మోకాలి కీలు మార్పిడి శస్త్రచికిత్సను సమంత వైద్యులు విజయవంతంగా పూర్తి చేశారు. ఆరోగ్యశ్రీ ద్వారా మొదటి మోకాలు కీలు మార్పిడి శస్త్ర చికిత్సను వైద్యులు డి.రాజు, యాకూబ్, నితిన్, వారి సిబ్బంది విజయ వంతంగా పూర్తి చేయడంతో ఆసుపత్రిలో పండుగ వాతావరణం నెలకొంది. శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తి చేసిన వైద్యులను, సిబ్బందిని సింగరేణి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ హిమబిందు, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ దయాల్ సింగ్, ఆర్.ఎం.ఓ డాక్టర్ అరుణ అభినందించారు. ఈ సందర్భంగా సూపరిం టెండెంట్ దయాల్ సింగ్ మాట్లాడుతూ రామగుండం పారిశ్రామిక ప్రాంతా నికి చెందిన అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని కోరారు.

## జిల్లాలో మూడు లక్షల గొర్రెలకు, మేకలకు నీలి నాలుక టీకా వ్యాధులు

**-జిల్లా పశు వైద్యాధికారి శంకర్**

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లాలో మూడు లక్షల ముప్పై ఒక్క వెయ్యి గొర్రెలకు, మేకలకు నీలి నాలుక వ్యాధి టీకాలు వేయడం జరిగిందని జిల్లా పశువైద్యాధికారి శంకర్ అన్నారు. రామగిరి మండలంలోని బేగం పేట పశువైద్యా కేంద్రాన్ని బుధవారం సందర్శించి, రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదావరి పరిహారక ప్రాంతాల్లో పశు వులకు గొంతు వాపు వ్యాధి రాకుండా జిల్లాలో 4689 పశువులకు టీకాలు వేయగా, రామగిరి మండలంలోని సుందిళ్ల,ముస్త్యాల గ్రామాలలో 1216 పశువులకు టీకాలు వేయడం జరిగిందని అన్నారు. అలాగే తెల్ల ఆవు పశు వులకు ముద్ద చర్మం వ్యాధి రాకుండా జిల్లాలో 50,447 వేల పశువులకు టీకాలు వేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో రెండో విడత గొర్రెల పెంపకం10,500, వేల యూనిట్లు మంజూరు కాగా, ఇందులో 2,975 లబ్ధిదారులు డీడీలు కట్టడం జరిగిందని, ఇందులో 1267యూనిట్లు కొనుగోలు చేయడం జరిగిందని, మిగతా 1612 యూనిట్లు ఈ స్కీమ్ నిలుపుదల చేయగా లబ్ధిదారుల ఖాతాలో వారి డబ్బులను జమ చేయడం జరిగిందని, ఇంకా మిగతా 96 యూనిట్లు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు. ఆయన వెంట మండల పశు వైద్యాధికారి వై.దుర్గాప్రసాద్, లైవ్ స్టాక్ ఆఫీసర్ నారాయణ ఉన్నారు.

## ఈ నెల 16 నుండిఆదివరాహస్వామి జయంత్యుత్సవాలు

**సూర్య కమాన్ పూర్**



పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలం లోని ఈ నెల 16 నుండి 18 వరకు సుప్రసిద్ధ ఆదివరాహస్వామి పుణ్యక్షేత్రంలో స్వామి వారి జయంత్యుత్సవాలు నిర్వహించ నున్నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి కొసన కాంతారెడ్డి తెలిపారు. 16న ఆదివరాహ హవనము, 17న శ్రీ, భూ ఆదివరా హస్వామి వారి కళ్యాణ మహోత్సవం, 18న ఆదివరాహస్వామి జయం త్యుత్సవం కార్యక్రమం లో భాగంగా అష్టోత్తర శతఘటాభిషేక మహోత్సవం 108 కలశములతో అభిషేకం కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలియ జేశారు. ఆదివరాహస్వామి వారి జయంత్యుత్సవాల్లో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులుకావాలని కోరారు.

## పంటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

**-జిల్లా కలెక్టరుకు బాధితుడి ఫిర్యాదు**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



ముప్పయియేళ్ళుగా సాగుచేసుకుంటున్న తన వ్యవసాయ భూమిలో వేసిన పంటను ధ్వంసం చేసిన వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ దొంతరవేన మధునయ్య అనే రైతు బుధవారం జిల్లా కలెక్టరుకు ఫిర్యాదు చేశాడు. ఈ సందర్భంగా మధునయ్య విలేకరులతో మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా కాల్వశ్రీరాంపూర్ మండలం ఎదులాపూర్ గ్రామంలో సర్వే నం.86/–/9 గల దానిలో ఎకరం వ్యవసాయ భూమి ఉందని,దానిని దౌర్జన్యంగా ఆక్రమించుకోవడానికి దొంతరవేన కొమురయ్య అనే వ్యక్తి చూస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశాడు. నాలుగేళ్ళుగా పక్షవాతానికి గురై మంచాన పడి ఉండటాన్ని అదునుగా తీసుకొని, సంబందిత అధికారులతో కుమ్మక్కై పట్టా చేయించుకున్నాడని ఆరోపించాడు. అంతేకాకుండా తమ కుటుంబ సభ్యులపై అక్రమ కేసులు బనాయిస్తున్నాడని తెలిపాడు. తగు విచారణ జరిపించి తనకు న్యాయం చేయాలని మధునయ్య కలెక్టర్ కు అందజేసిన ఫిర్యాదులో కోరినట్లు పేర్కొన్నాడు.

## కాందిశీకుల సమస్యల పరిష్కారానికి కృషి

**-అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్**

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



బర్మా , శ్రీలంక కాందిశీకుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సంబంధిత అధికా రులను ఆదేశించారు. బుధవారం బర్మా , శ్రీలంక కాందిశీకుల సమస్యల పరిష్కారం పై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఇందులో గత 30 సంవత్సరముల నుండి అంతర్గాం స్పిన్నింగ్ మిల్లు, వీవింగ్ మిల్లు మూత పడ్డాక వారి యొక్క సమస్యలు, వారికి రావాల్సిన బకాయిల గురించి చర్చించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఆర్. డి. ఓ. పెద్దపల్లి గంగయ్య , తహసీల్దార్ అంతర్గాం రమేష్, సహాయ సంచాలకులు చేనేత జౌళి శాఖ కరీంనగర్ ఎస్ చరణ్, డివిజనల్ పంచాయతీ అధికారి వేణుగోపాల్ , సహాయ సంచాలకులు చేనేత మరియు జౌళి శాఖ ఎస్.చరణ్, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ హేమలత, చేనేత జోలి శాఖ అభివృద్ధి అధికారి సంతోష్ కుమార్ , ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్ తానయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు అరటి పండ్లు పంపిణీ కొనసాగిస్తాం

**-తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య**

**సూర్య, సెంటినరీ కాలనీ**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండ లంలోని ముస్త్యాల, సుందిళ్ల గ్రామా ల్లోని పాఠశాల విద్యార్థిని విద్యార్థు లకు పండ్లు పంపిణీ కొనసాగి స్తామని ముస్త్యాల తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగ రాజు అన్నారు. బుధవారం రామగిరి నంబమ్మ-కన్నం బొందయ్యల జ్ఞాప కార్థంగా విద్యార్థిని విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. తాను సర్పంచ్ గా ఉన్న సమయంలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగిందని, దిన్ని ఇలాగే కొనసాగిస్తామన్నారు. గత ఐదు సంవత్సరాలుగా విద్యార్థిని, విద్యార్థు లకు పండ్లు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతి బుధవారం ఆయా పాఠశాలల్లో సుమారు 400 మంది విద్యార్థులకు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులు సద్వినియోగం చేసుకోగలరు

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండల కేంద్రం లో భవన నిర్మాణాల కార్మికులకు నిర్వహిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని ఉమ్మడి కమా న్పూర్ మాజీ జెడ్పిటీసి గంట వెంకట రమణ రెడ్డి తెలిపారు. లేబర్ కార్డు కలిగిన భవన నిర్మాణా కార్మికులకు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ (న్యాక్) ద్వారా15 రోజులు శిక్షణ ఇవ్వబడునని,శిక్షణ కాలంలో రోజుకు రూ.300 ఉపకార వేతనం తో పాటు మధ్యాహ్న భోజనం, టీషర్ట్స్, బ్యాగ్స్, హెల్మెట్, బుక్కు, పెన్ను తో పాటు సర్టిఫికెట్ ఇవ్వబడుననీ తెలిపారు. ఈ ట్రైనింగ్ పొందడానికి 18 నుండి 45 సంవత్సరంల లోపు వయసు కలిగిన కార్మికులు అర్హులున్నారు.ఆసక్తి కల అభ్యర్థులు లేబర్ కార్డు ఆధార్ కార్డ్, బ్యాంకు పాసు బుక్, రేషన్ కార్డ్ ల జిరాక్స్ లు, 3 పాస్ ఫోటోలతో కమన్పూర్ లోని న్యాక్ ట్రైనింగ్ సెంటర్లో ఈ నెల 16 వ తేదీలోపు సెంటర్ ఇంచార్జ్ బి సంపత్ ను సంప్రదించాలని కోరారు. ఇతర వివరాలకు 8688930886 నెంబర్ల కు సంప్రదించగలరు.

## ఏబీవీపీ ఆద్వర్యంలో తిరంగా ర్యాలీ

**సూర్య - సుల్తానాబాద్**

భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ సుల్తానాబాద్ నగర శాఖ ఆధ్వర్యంలో దాదాపు 600 మంది విద్యార్థులతోనే కలిసి భారీ జాతీయ జెండాతో పట్టణంలో నిర్వహించిన తిరంగా ర్యాలినీ తెలంగాణ ప్రాంత సంఘటన మంత్రి తోట లవణ్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విభాగ కన్వీనర్ అజయ్, జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ సోషల్ మీడియా కో కన్వీనర్, శ్రీపతి సాయి తేజ, కరీంనగర్ విభాగ్ హాస్టల్ కన్వీనర్ రాసురి ప్రవీణ్, జిల్లా కన్వీనర్ రిషి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అజయ్, నాయకులు సందీప్, అభి, రాకేష్ వినయ్, సిద్ధార్థ నితిన్ అన్వేష్ తో పాటు పెద్ద ఎత్తున విద్యార్థులు పాల్గొన్నారు

# పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవు

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**సూర్య కామారెడ్డి బ్యూరో**

పరిసరాలు పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. మాచారెడ్డి మండలం లక్ష్మీ రావులపల్లి లో బుధవారం కలెక్టర్ పర్యటించారు. ఇటీవల డెంగ్యూ వ్యాధి పాజిటివ్ వచ్చి కోరుకున్న బాధితుల ఇంటికి వెళ్లి వివరాలు సేకరించారు. డెంగీ జ్వరం రావడానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఇళ్ల చుట్టూ ఉన్న పరిసరాలను పరిశీలించి ఇండ్లు ముందున్న డ్రమ్ములలో ఎక్కువ నీరు ఎక్కువ రోజులు నీటి నిల్వ ఉంచరాదని సూచించారు. మురుగు కాలువల శుభ్రంగా ఉంచాలని పాగింగ్ చేయాలని పంచాయతీ కార్యదర్శి విజేయను ఆదేశించారు పరిసరాల పరిశుభ్రత పై గ్రామీణలకు అవగాహన కల్పించాలని కోరారు. ప్రతి శు క్రవారం డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలని ఆయన తెలిపారు. పరిసరాల్లో వర్షపు నీరు నిల్వ



ఉండకుండా చూడాలన్నారు. వర్షం నీరు నీలో ఉండడం వల్ల దోమలు వృద్ధి చెందుతాయి అని చెప్పారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి అని జిల్లా కలెక్టర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిస్తూ అన్నారు. మాచారెడ్డి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో హాజరు పార్టీలను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి ఆదర్శను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఇలాంటి రోగాలు వచ్చిన బాధితులు ఉన్నారని ఆరా తీశారు. జ్వరం వాంతులు విరోచనాలు ఉన్న బాధితులు ఉన్నారని వైద్యాధికారి తెలిపారు. రక్త పరీక్షల ఇన్ఫెక్షన్ మందులు ఆపరేషన్ థియేటర్ గదులు పరిశీలించారు. అందులో ఉన్న వైద్యశాలను వైద్య సేవలు వివరాలు రోగులకు అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆవరణలో వనం మహోత్సవం భాగంగా మొక్కలు నాటారు ఉద్యోగులు ప్రతి ఒక్కరు రెండు మొక్కలు నాటి సమర్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ దయానంద్ డిపిఓ శ్రీనివాసరావు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలందరికీ లబ్ధి జరిగేలా చూస్తా

**- ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డీ**

**సూర్య మాక్లూర్**



సీఎం సహాయ నిధి చెక్కులను బుధవారం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు .మండలంలోని గుత్ప, కల్లేడ, గొట్టుముక్కల, మాదా పూర్, గ్రామాలలో వివిధ గ్రామాల లబ్ధిదారులకు ఎమ్మెల్యే పైడి 390 చెక్కులు అందించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలు,కులాలు,మతలు చూడకుండా అందరికీ చెక్కులు రావడం జరిగిందని ప్రభుత్వ పథకాలు కూడా నిజమైన లబ్ధిదారులకు వచ్చేలా చూస్తానని సెప్టెంబర్ నెలలో రేషన్ కార్డు దరఖాస్తులు,పింఛన్ల దరఖాస్తులను పరిష్కరించడం జరుగుత ందని నిజమైన లబ్ధిదారులకు వచ్చే విధంగా చూస్తానని అలాగే ఇల్లు లేని వారికి మాత్రమే 5 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని ఉన్న వారికి ఇస్తే లేని వారు తిరగబడలాని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అలాగే హిందువులంత ఐక్యంగా ఉండాలని హిందూ సమాజం ఇతరులకు ఆదర్శంగా ఉండాలని కులాలకు అతీతంగా అభివృద్ధిని కోరుకోవలని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు సురేష్ నాయక్,వినోద్,రమేష్ నాయక్,సంతోష్,గంగారెడ్డి, ఆడేందర్, శేఖర్, శ్రీకాంత్,నరేష్,రఘు,గోపి,తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న డిగ్రీ కళాశాలఅధ్యాపకులకు సన్మానం..

**- డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ వి.విజయలక్ష్మి.**

**సూర్య గంభీరావుపేట**



మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బుధవారం రోజునబదిలీపై వెళ్తున్న అధ్యాపకులు పిట్ల దాసు, బి శ్రీవల్లి, లను ఇక్కడికి బదిలీపై వచ్చిన అధ్యాపకులు డాక్టర్ ప్రభాకర్ లను కళాశాల ప్రిన్సిపల్ వి.విజయలక్ష్మి, న్యాప్స్కాప్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, అధ్యాపకుల బృందం శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా కొండూరు రవీందర్ రావు మాట్లాడుతూ అధ్యాపకులు పిట్లా దాసు చేసిన సేవలు అమోఘమని కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచడంలో కాలేజీ అభివృద్ధిలో మౌలిక వసతుల కల్పనలో కళాశాలకు న్యాక్ బి ప్లస్ గ్రేడ్ రావడంలో విపరీతమైన కృషి చేశాడని గుర్తు చేశారు. అధ్యాపకురాలు శ్రీవల్లి గత 24 సంవత్సర కాలం నుండి గంభీరావుపేట ప్రాంతంలో టీచర్ నుండి డిగ్రీ అధ్యాపకురాలుగా ఎదిగి ఇక్కడి విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దారని అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం హాల్ ముని కమిటీ మెంబర్స్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## దీక్ష విరమించిన న్యాయవాదులు

**సూర్య సిరిసిల్ల టౌన్**



కోర్టు ఇచ్చిన తీర్పులను బేఖాతారం చేస్తూ న్యాయవాదులపై,కక్ష దారులపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తున్న పోలీసుల వైఖరిని నిరసిస్తూ సిరిసిల్ల బార్ సోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు రెండో రోజుకు చేరాయి. సాయంత్రం న్యాయవాదులకు పోలీసులకు జరిగిన చర్చలు ఫలించడంతో దీక్షల్ని విరమించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసుల వైఖరి నిరసిస్తూ గత 16 రోజులుగా న్యాయవాదులు కోర్టు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేస్తుండగా ప్రభుత్వం నుండి పోలీస్ శాఖ నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో రిలే నిరాహార దీక్షాన్ని ప్రారంభించారు.న్యాయస్థాన ఉత్తర్వులలో రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీసుల జోక్యాన్ని నిరసిస్తూ గాజుల రాజమల్లు,ఆకునూరి సురేష్ ప్రసాద్,కొండ సత్యనారాయణ,సుధీర్,భగవాన్ లు దీక్షలో కూర్చున్నారు.వీరికి బార్ అసోసియేషన్ అధ్యక్ష ,కార్యదర్శులు సంజీవ రెడ్డి,వెంకటి, సీనియర్ న్యాయవాదులు ఉమాశంకర్, వసంతం, ధర్మేంధర్, రవీందర్ రావు,కోడి లక్ష్మణ్,కుంట శ్రీనివాస్,గుడ్ల కిషన్, విష్ణు,నాగరాజు,వేణు,తదితరులు సంఘీ భావం తెలిపారు.ఇదిలా ఉండగా జిల్లా న్యాయమూర్తి ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ చంద్రయ్య,ఇద్దరు డిఎస్పిల ఆధ్వర్యంలో న్యాయవాదులతో చర్చలు జరిగాయి. న్యాయవాదులు పెట్టిన డిమాండ్లను పోలీసు అంగీకరించినందున దీక్షలు వీరమణ చేసి సోమవారం నుండి విధులకు హాజరు కావడానికి న్యాయవాద సంఘం వేములవాడ,సిరిసిల్ల అధ్యక్షుల సమక్షంలో నిర్ణయం జరిగింది.ఈ మేరకు దీక్షలను విరమించారు.

## నిజామాబాద్ లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రారంభం

**- మహిళ సంఘాల ఋణాలను సద్వినియోగం చేసుకోవాలి.**

**- పంట రుణాలను ఎప్పటికప్పుడు రెన్యూవల్ చేసుకోవాలి.**

**- తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ వై శోభ**

**సూర్య కోనరావుపేట**




మహిళా సంఘాలకు అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని, ఆర్థికంగా నిలదొక్కు ాోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ చైర్మన్ వై శోభ అన్నారు. బుధవారం కోన రావుపేట మండలం నిజామాబాద్ లో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ ను నూతన భవనంలోకి మార్చగా బ్యాంక్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఖాతాదారులు బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు విధిగా ఇన్సూరెన్స్ చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఇన్సూరెన్స్ చేసి మరణించిన ఖాతాదారుల యొక్క క్లైయిమ్ అమౌంట్ చెక్కును నామినీకి అందజేశారు. మహిళలు రుణాలు తీసుకొని వాటిని చెల్లిస్తున్న తీరును అభినందించారు. ఆదాయాలను పెంచే కార్యక్రమాలను ఈ రుణాల ద్వారా పెంపొందించుకోవాలని సూచించారు. రైతులు పంట రుణాలను ఎప్పటికప్పుడు పునరుద్ధరించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరు బ్యాంక్ అందించే సేవలను వినియోగించుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న అన్ని సామాజిక భద్రత పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి శేషాద్రి, జగిత్యాల బ్యాంక్ రీజనల్ మేనేజర్ రాజా నరేంద్ర, లీడ్ బ్యాంక్ మేనేజర్ మల్లికార్జునరావు, ఎస్ ఎన్ డి కిరణ్, ఎస్ఎంబి లక్ష్మీనారాయణ రెడ్డి, నిజామాబాద్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్,సిబ్బంది, బ్యాంక్ అధికారులు,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి.

**- అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్**

**సూర్య కోనరావుపేట**



వైద్యులు ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలందించాలని అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్ అన్నారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి వసంతరావుతో కలిసి ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్లో అందించే సేవలను, వైద్య పరీక్షల గురించి మెడికల్ ఆఫీసర్ ను అడిగి తెలుసుకున్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రికార్డులను పరిశీలించారు. పేషంట్లతో మాట్లాడి వైద్య సేవల గురించి ఆరా తీశారు. హాస్పిటల్ పరిసరాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించి, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. హాస్పిటల్లో అంబులెన్స్ అవసరం ఉందని, కాంపౌండ్ వాల్ నిర్మాణం గురించి, సిబ్బంది కొరతపై అడిషనల్ కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ దివ్య, డిపిఓ ఉమాదేవి, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ వేణుమాధవ్, తహాశీల్దార్ విజయప్రకాష్ రావు,వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఫారెస్ట్ అధికారుల విధులకు ఆటంకపరిచిన వ్యక్తుల అరెస్ట్

**సూర్య కోనరావుపేట**

ఫారెస్ట్ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన ఇద్దరు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు కోనరావుపేట ఎస్సై శేఖర్ రెడ్డి తెలిపారు.కోనరావుపేట మండలం నిజామాబాద్ బీట్ పరిధిలోని కంపార్ట్మెంట్ నెంబర్ 178/2లో ఒక ఎకరం భూమిని కోనరావుపేటకు చెందిన దండుగుల కనకయ్య, దండవుల పోశవ్వ దంపతులు అక్రమంగా సాగు చేస్తూ గుడిసెలు వేశారని తెలిసి ఫారెస్ట్ అధికారులు వాటిని తొలగించే ప్రయత్నం చేయగా వారిని అడ్డుకొని విధులకు ఆటంకం కలిగించారని డిఎఫ్ఓ నునావత్ మోహన్ లాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితులిద్దరిని అరెస్టు చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరుపరచగా 14 రోజుల రిమాండ్ కు తరలించడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## ఉరి వేసుకుని వ్యక్తి మృతి

**సూర్య ముస్తాబాద్**



ఉరి వేసుకుని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలములోని నామాపూర్ గ్రామములో చోటు చేసుకుంది.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం నమాపుర్ గ్రామానికి చెందిన పేసారి దేవరాజు (28) అను నతడు 6సంవత్సరాల క్రితం భరత్ నగర్ కు చెందిన స్రవంతితో వివాహము జరుగగా,అప్పటినుండి ఇప్పటివరకు సంతానము కలుగలేదని బాధపడుతూ ఇంట్లో ఎవరు లేని సమయములో ఉరి వేసుకుని మృతి చెందినాడని మృతుని తండ్రి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్టు ఎస్సై తెలిపారు.

## కోనరావుపేటలో బంద్ సంపూర్ణం

**సూర్యకోనరావుపేట**

బంగ్లాదేశ్ లో హిందువుల పై జరుగుతున్న దాడులను నిరసిస్తూ బీజేపీ నాయకులు ఇచ్చిన పిలుపుమేరకు కోనరావుపేట బంద్ సంపూర్ణంగా జరిగింది. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షుడు గొట్టే రామచంద్రం ఆధ్వర్యంలో నాయకులతో కలిసి ర్యాలీ తీసి బందును విజయవంతం చేయాలని పిలుపునిస్తూ షాపులను మూసి చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బంగ్లాదేశ్లో హిందువులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించారు. ప్రపంచలోని హిందువులంతా ఏకం కావాలని, హిందువులపై ఎక్కడ దాడులు జరిగిన వారికి మద్దతుగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,మహిళలు,గ్రామస్తులు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా హార్ గర్ తిరంగా

**- తెలంగాణ చౌక్ లో సామూహిక జాతీయ గీతాలాపన**

**సూర్య వేములవాడ**



వేములవాడ పట్టణంలోని తెలంగాణ చౌక్ వద్ద బుధవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో హర్ ఘర్ థిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల కృషిని,దేశ భక్తి ,దేశ సమక్యతపై ప్రజలలో పెంపొందించే విధంగా సామూహిక జాతీయ గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్ల అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ ,డాక్టర్ రాధాకిషన్,జిల్ల ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, మోటూరి మధు,కౌన్సిలర్ బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు , కోల కృష్ణ స్వామి,వివేక్ రెడ్డి,మైలరం శ్రీనివాస్,మమిండ్ల లక్మిరాజం, కొరేపు నరేష్,సత్యం,నేరెళ్ల సాయి కుమార్,అన్నం నర్సయ్య ,హరీష్, సగ్గు రాహుల్,బిజెపి నాయకులు కార్యకర్తలు, వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు, పట్టణ ప్రముఖులు ప్రజలు పాల్గొన్నారు.

# మహనీయుల విగ్రహాల ముసుగులు వెంటనే తొలగించాలి

**- పోలీసుల బందోబస్తు తో ఎన్నాళ్లు పహారా కాస్తారు. - బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి**

**సూర్య తిమ్మాపూర్ 05**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల బస్టాండ్ ఆవరణలో సుమారు రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన విగ్రహాలపైనున్న ముసుగులను వెంటనే తొలగించాలని డిమాండ్ చేస్తూ తిమ్మాపూర్ బీజేపీ శ్రేణులు తహసీల్దార్ విజయ్ కుమార్ ను వినతిపత్రం ద్వారా కోరారు. స్వాతంత్ర్య పోరాటం లో పాల్గొన్న మహనీయుల విగ్రహాలను శుభ్రం చేసి, వారి పోరాట స్ఫూర్తిని నేటి తరానికి తెలియజేయాలనే ఉద్దేశ్యంతో విగ్రహాలను శుద్ధి చేయాలని బీజేపీ రాష్ట్ర, జిల్లా పార్టీ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా తిమ్మాపూర్ మండలంలోని పలు గ్రామాల్లో ఉన్నటువంటి మహనీయుల విగ్రహాలను తిమ్మాపూర్ బీజేపీ శ్రేణులు శుభ్రం చేసారు.కాగా రెండేళ్ల క్రితం అప్పటి బిఆర్ఎస్ ఎమ్మెల్యే సూచన మేరకు బస్టాండ్ ఆవరణలో ఏర్పాటు చేసిన అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాలపై ఉన్నటువంటి ముసుగులను తొలగించి, చూట్టూ ఉన్న గడ్డి ని తొలగించి శుభ్రం చేస్తామని తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరా చారి ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం కార్యకర్తలు చేరుకున్నారు. కానీ ఇంటలిజెన్స్ ముందస్తు సమాచారంతో తిమ్మాపూర్, గన్నేరువరం, చిగురుమామిడి ఎస్సై ల ఆధ్వర్యంలో ఆర్టిసి పోలీసులతో పాటుగా సుమారు 100 మందితో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసారు



**ముసుగులను తొలగించాలి**

రెండేళ్ల క్రితం ఏర్పాటు చేసిన అంబేద్కర్, జగ్జీవన్ రాం విగ్రహాల పై ఉన్నటువంటి ముసుగులను తొలగించాలని తిమ్మాపూర్ బీజేపీ అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి డిమాండ్ చేశారు. రాజీవ్ రహదారి పక్కన ఏర్పాటు చేసిన విగ్రహాలకు సందర్భానుసారంగా గౌరవించాల్సింది పోయి, ముసుగులను తొలగించకుండా అగౌరవపరచడం చాలా భాదాకారమని పేర్కొన్నారు.ఇటువంటి సున్నితమైన విషయాల్లో ప్రభుత్వం సత్వరమైన నిర్ణయాలు తీసుకొని ప్రజలకు జవాబుదారిగా ఉండాలని కోరారు. గత ప్రభుత్వం లో చేసిన అనాలోచితమైన నిర్ణయం వల్ల ఆర్టిసి ఉన్నతాధికారులకు వచ్చిన పొరపొచ్చాలతో ప్రజాస్వామ్యవాదుల మనోభావాలకు అవమానం కలుగుతుందని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం లోని ఎమ్మెల్యే గానీ, మంత్రులు గానీ చొరవ తీసుకొని విగ్రహాల పైనున్న ముసుగులు తొలగించి సమస్య ను వెంటనే పరిష్కరించాలని కోరుతూ ముసుగులు తొలగించే కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లుగా అధ్యక్షులు తెలిపారు.పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు దుర్సెట్టి రమేష్,ఎడ్ల భూంరెడ్డి, వేల్పుల ఓదయ్య,పబ్బ తిరుపతి,రేగూరి సుగుణాకర్,దూల్గుంటి శేఖర్ రెడ్డి, కిన్నెర ముత్తిలింగం,సొన్నాకుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర దినోత్సవాన్ని ప్రజలంతా ఘనంగా జరుపుకోవాలి

**- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



గ్రామ గ్రామానా, వాడవాడనా గురువారం రోజున స్వాతంత్ర దినోత్సవాన్ని ప్రజలు, రాజకీయ పార్టీల నాయకులు ఘనంగా జరుపుకోవాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ ఒక ప్రకటనలో కోరారు.ఎంతోమంది మహనీయుల త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్రం సిద్ధించిందని, స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా వారు దేశానికి అందించిన సేవలను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. వాడవాడనా ఇంటింటా జెండాను ఎగరవేసి మహనీయులకు నివాళు లర్పించడం మన ప్రథమ కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రజలంతా దేశ సమైక్యత, దేశభక్తి చాటుకునేలా ముందుకెళ్లాలని సూచించారు. ఈ ఏడాది దేశంలో నిరుద్యోగ సమస్య నిర్మూలన కావాలని ఆకాంక్షిస్తున్నానని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నదని తెలిపారురాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున సంక్షేమ పథకాల అమలు చేస్తూ పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పనిచేస్తున్నదని చెప్పారు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మంత్రులు పొన్నం ప్రభాకర్, దుద్దిల శ్రీధర్ బాబు, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిలు, ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు వెలిచాల రాజేందర్ రావు తెలిపారు. ఆనందోత్సవాల మధ్య స్వాతంత్ర దినోత్సవాన్ని ప్రజలు ఘనంగా జరుపుకోవాలని కోరారు.

## సతీష్ కుమార్ కృషితోనే నూతన గ్రామ పంచాయతీల ఏర్పాటు

**- సర్పంచుల ఫోరం మాజీ మండల ఉపాధ్యక్షురాలు పైడిమల్ల సుశీల**

**సూర్య సైదాపూర్**

హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ కృషితోనే సైదాపూర్ మండలంలోని మూడు నూతన గ్రామ పంచాయతీలకు గెజిట్ విడుదల అయిందని మాజీ తాజా మాజీ సర్పంచ్ల ఫోరం మండల ఉపాధ్యక్షురాలు సోమారం తాజా మాజీ సర్పంచ్ రేగుల పైడిమల్ల సుశీల తిరుపతి గౌడ్ పేర్కొన్నారు. బుధవారం సోమారం గ్రామంలో అమే విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో నూతన గ్రామపంచాయతీల ఏర్పాటుకు ప్రభుత్వ ఆమోదం తెలపడంతో పంచాయతీల ఏర్పాటుకు మార్గం సులభతరమైందన్నారు. హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ మండలంలోని కుర్మపల్లి, గొల్లగూడెం, గెర్రెపల్లి గ్రామపంచాయతీలో ఏర్పాటు కోసం అసెంబ్లీలో పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడం జరిగిందన్నారు. ఆయన కృషి వల్లనే సైదాపూర్ మండలంలో నూతనంగా మూడు గ్రామపంచాయతీలు ఏర్పడడం పట్ల సతీష్ కుమార్ కు సోమారం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏపీఏ ఏరియా ఇంజినీర్ గా యాదయ్య

**సూర్య సెంటినరీ కాలనీ**

అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా ఇంజినీర్ గా నియమితులైన కె.యాదయ్య బుధవారం ఏరియా జీ.ఎం కొప్పుల.వెంకటేశ్వర్లుకు రిపోర్ట్ చేసి బాధ్యతలను స్వీకరించారు. ఈయన ఇంతకు ముందు శ్రీరాంపూర్ ఏరియా లోని ఏరియా స్టోర్స్ డీ.జీ.ఎం గా పనిచేసి ఎ.పి.ఎ ఏరియా ఏరియా ఇంజినీర్ గా బదిలీ పై వచ్చారు. ఈ సంధర్భంగా పలువురు అధికారులు,ఉద్యోగులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రధాని పిలుపులో భాగంగా ఇంటి పై జెండా ఎగుర వేసిన బిజెపి నాయకులు

**సూర్య, కొత్త పల్లి**



భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపులో భాగంగా కొత్తపెల్లి పట్టణంలో బిజెపి నాయకులు తమ ఇండ్లపైన జాతీయ జెండాలు ఎగుర వేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు దేశానికే గర్వకారణం అని ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటిపై జెండాను ఎగురవేయాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## భాస్కర్ నాయక్ ను ఘనంగా సన్మానించిన గిరిజన నేతలు

**సూర్య కరీంనగర్ టౌన్**



గిరిజన విద్యార్థి సంఘం నూతన రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన బాదావత్ భాస్కర్ నాయక్ ను గిరిజన నేతలు వైస్ ఎంపీపీ భూక్య తిరుపతి నాయక్ ధరావత్ తిరుపతి నాయక్ ఘనంగా సన్మానిం చిననారు.భూక్య తిరుపతి నాయాక్ మాట్లాడుతూ భాస్కర్ నాయక్ అంచలం చలుగా విద్యార్థుల కోసం గిరిజనుల హక్కుల కోసం రిజర్వేషన్ల కోసం గిరిజన బిడ్డలు విద్యార్థులకు ఎక్కడ అన్యాయం జరిగితే అక్కడ న్యాయం కోసం పోరాడే వ్యక్తిత్వం వ్యక్తి భాస్కర్ నాయక్ గిరిజన విద్యార్థి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోబడిన సంతోషం తెలియజేస్తూ జీవితంలో మా అందరి సపోర్ట్ తో ఇంకా ఎన్నో విజయాలు అనుకున్న లక్ష్యాలను సాధించాలని కోరుకుంటూ మా గిరిజన జాతి తరపున శు భాకాంక్షలు తెలుపుతున్నామని అన్నారు.

## ప్రమాదాల సమయంలో అప్రమత్తంగా ఉండాలి

**సూర్య, హుజురాబాద్ రూరల్**



అగ్ని ప్రమాదాలు సంభవించిన సమయంలో ఆందోళనకు గురికాకుండా అప్రమత్తంగా ఉండి ప్రమాదాల నుండి బయటపడే ఆలోచన చేయాలని హుజురాబాద్ ఫైర్ స్టేషన్ లీడింగ్ ఆఫీసర్ వి. సురేందర్, ఫైర్ స్టేషన్ ఇంచార్జ్ అధికారి పి. శ్రీనివాస్ లు అన్నారు. బుధవారం హుజురాబాద్ మండలం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్.సి.సి క్యాడేట్లకు అగ్నిమాపక శాఖ అధికారులచే ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకునే జాగ్రత్తలు, గుండెపోటు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కమాండింగ్ ఆఫీసర్ కాల్ డానియల్ లోటు జోన, డాక్టర్ కెప్టెన్ రవీంద్ర బాబు, బిహెచ్ ఎం. పూజారి, ఏఎన్ఓ జ్యోతి, మేజర్ సాగర్ సింగ్, జె. సూర్య ప్రసాద్, హవల్దార్ వికాస్ కుమార్, గులాబ్ సింగ్, లెఫ్టినెంట్ శ్రీలత, లెఫ్టినెంట్ రాజు, ఐఓ నవీన్, ఎన్.సి.సి క్యాడేట్లు పాల్గొన్నారు.

## ఎంతోమంది త్యాగాల ఫలితమే స్వాతంత్ర్యం

**- కొత్తపల్లి మాజీ ఉపసర్పంచ్**

**సూర్య ,కొత్త పల్లి**



భారతదేశానికి స్వాతంత్రం రావడంలో ఎంతోమంది మహనీయులు తమ జీవితాలను తృణప్రాయంగా దేశం కోసం త్యాగం చేశారని స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా కొత్తపెల్లి మాజీ ఉపసర్పంచ్ సామాజిక సేవకులు అను మల్ల చంద్రమౌళి గుర్తు చేశారు. నాడు మహనీయులు ఎంతో గాను త్యాగం చేసి దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చారని వారి సేవలు ఏనాటికి మరువలేమని అన్నారు. మహనీయుల స్ఫూర్తిని మరింత ముందుకు తీసుకువెళ్లే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అను మల్ల మిత్ర మండలి సభ్యులు పాల్గొన్నారు .

## గన్నేరువరం పోలీస్ ఆధ్వర్యంలో వ్యాస రచన్ పోటీ

**సూర్య గన్నేరువరం**



కరీంనగర్ సీపీ ఆదేశానుసారం ఆగస్టు 15 ని పురస్కరించుకొని గన్నేరువరం పోలీస్ ఆధ్వర్యంలో మండలంలోని గన్నేరువరం, జంగపల్లి ప్రభుత్వ హై స్కూల్స్ లో మాదకద్రవ్యాలు మత్తు పదార్థాల వినియోగం దానివల్ల వచ్చే ఆరోగ్య సమస్యలపై వ్యసారచన పోటీ నిర్వహించడం జరిగింది.జంగపల్లి హై స్కూల్ సైబర్ క్రైమ్ ,గంజా పై అవగాహన సదస్సు కూడా నిర్వహించడం జరిగింది.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

**- చెక్కులను పంపిణీ చేసిన కౌన్సిలర్ సత్యనారాయణ రెడ్డి**

**సూర్య కొత్తపల్లి**



ప్రజా సేవకుడు నిరంతరం ప్రజా సమస్యల మీద, ప్రజా సమస్యలే తన సమస్యగా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు కొత్తపెల్లి పట్టణం 11 వార్డ్ కౌన్సిలర్ చింతల సత్యనారాయణ రెడ్డి బొడిగె వెంకటమ్మకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ పంపిణీ చేశారు .దానితోపాటు ఇంకా 11వ వార్డులో ఐదుగురు లబ్ధిదారులు సీఎం రిలీఫ్ ఫండ్ కోసం వేచి చూస్తున్నారు కావున తొందరగా ప్రభుత్వము చెక్కుల నిధులు విడుదల చేయాలని కోరుతున్నామని ప్రభుత్వానికి తెలిపారు.

## ట్రాఫిక్ నియంత్రణ కొరకు ప్రధాన కూడళ్ల వద్ద సిగ్నల్ వ్యవస్థను మరింత మెరుగుపరచాలి

**- కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి**

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ లోని ట్రాఫిక్ నియంత్రణ కొరకు ప్రధాన కూడళ్ల వద్ద సిగ్నల్ వ్యవస్థను మరింత మెరుగుపరచాలని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి అన్నారు.కరీంనగర్ కమిషనరేట్ కేంద్రంలోని కాన్ఫరెన్స్ హాలు నందు బుధవారంనాడు పలు శాఖల అధికారులతో ట్రాఫిక్ నియంత్రణ , రోడ్డు భద్రతా మరియు స్మార్ట్ సిటీ అభివృద్ధిలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు, వాటి పనితీరు పై సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ శాఖతో పాటు, ఫైర్ , ఆర్ అండ్ బి , హెచ్.కె.ఆర్, ట్రాన్స్పోర్ట్ శాఖ , ఆర్ టి సి , స్మార్ట్ సిటీకి చెందిన ఎం ఎస్ ఐ సంస్థ ల అధికారులు ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ సీసీ కెమెరాలను సంఖ్యను పెంచి వాటి పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. నగరంలో అవసరమైన చోట్ల మాత్రమే యూ టర్న్ ల ఏర్పాటు, వారి వద్ద సోలార్ లైట్ లను ఏర్పాటు చేయాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బైపాస్ రోడ్డు మొత్తం లైటింగ్ ఉండేలా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలన్నారు. అదే విధంగా రోడ్డు భద్రతా పరంగా తీసుకోవాల్సిన చర్యలు శాఖల వారీగా అధికారులతో చర్చించారు. శాఖల వారీగా పెండింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. అన్నిశాఖలు సమన్వయంతో పనిచేసి ట్రాఫిక్ సమస్యలను నియంతరించుటకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఎ లక్ష్మి నారాయణ, జిల్లా ఫైర్ ఆఫీసర్ ఎం శ్రీనివాస్ రెడ్డి , ఈ లక్ష్మణ్ ఎస్ఈ ఆర్ అండ్ బి , భూపతి రెడ్డి ఆర్ టి సి డిప్యూటీ ఆర్ ఎం , విజయభాస్కర్ హెచ్ కె ఆర్ , జి శ్రీకాంత్ స్మార్ట్ సిటీ అభివృద్ధి సంస్థ ప్రతినిధి, బి శ్రీకాంత్ ఎం.వి. ఐ. ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# సీనియర్ సిటీజేన్స్ ఆధ్వర్యంలో వ్యాస రచన,క్రీడల పోటీలు

**సూర్య జిగిత్యాల**

తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా గత నాలుగు రోజులుగా కళాశాలల విద్యార్థులకు వ్యాస రచన పోటీలు,సీనియర్ సిటీజేన్లకు క్రీడల పోటీలు నిర్వహిస్తున్నారు.బుధవారం జిల్లాలో ప్రముఖ వృత్తి విద్యల నేతాజీ కళాశాల లో తల్లిదండ్రులే ప్రత్యక్ష దేవతలు-వృద్దాప్యంలో వారి సంరక్షణ మా బాధ్యత అనే అంశంపై విద్యార్థులకు వ్యాస రచన పోటీలు, వివేకానంద స్టేడియంలో, టాస్కా జిల్లా కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహా రావు సూచనల మేరకు క్రీడల పోటీలు నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యాస రచన పోటీల్లో ప్రథమ బహుమతి వి.మనూష,ద్వితీయ బహుమతి బి.మానస, తృతీయ బహుమతి డి.రాం చరణ్, కన్సోలేషన్



బహుమతి అధిబా మహీన్ లు పొందారు.క్రీడల పోటీల్లో చదరంగం లో వెల్మల ప్రకాష్ రావు ప్రథమ,సయ్యద్ హుస్సేన్ ద్వితీయ బహుమతి,క్యారమ్స్ లో ప్రథమ సింగం భాస్కర్,ద్వితీయ ఎం.డి.యాకూబ్, ఫాస్ట్ వాకింగ్ లో ప్రథమ దుబ్బేశం, ద్వితీయ కొక్కుల నారాయణ, చంచా పరుగులో ప్రథమ కండ్లే గంగాధర్, ద్వితీయ గంటేడి రాజ్ మోహన్,లు బహుమతులు పొందారు. వ్యాస రచన పోటీల్లో విజేతలైన విద్యార్థులకు వారి కళాశాలల్లోనే బహుమతులు హరి ఆశోక్ కుమార్,కాలేజీ ప్రిన్సిపాల్ చేతుల మీదుగా అందజేశారు. క్రీడల్లో ని విజేతలకు స్వాతంత్ర్య దినోత్సవం రోజున టాస్కా కార్యాలయంలో బహుమతులు అంద జేస్తామని హరి ఆశోక్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,పి.హన్మంత్ రెడ్డి, ఎం.డి.యాకూబ్, కోశాధికారి వి.ప్రకాష్ రావు,నాయకులు పి.సతీష్ రాజ్,మానాల కిషన్,సింగం గంగాదర్,సయ్యద్ యూసుఫ్,నేతాజీ కాలేజీ సంస్థల అధినేత సింగం భాస్కర్, ప్రిన్సిపాల్ గంగాధర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,జగిత్యాల అధ్యక్షుడు బి.రాజేశ్వర్,జిల్లా,డివిజన్,మండలాల ,గ్రామాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతీయవాదం, దేశసమగ్రతను పెంపొందిచడానికె హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**- పెద్దపల్లి జిల్లా బీజేపీ అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి**

**సూర్య మంథని**



పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో సుమారు వేయి మంది విద్యార్థులతో హర్ ఘర్ తిరంగా భారీ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి , రాష్ట్ర నాయకులు చల్ల నారాయణ రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొండ పాక సత్యప్రకాష్ ర్యాలీలో పాల్గొని కార్యక్రమని ఉద్దేశించి మాట్లాడుతూ దేశ సమగ్రతను, జాతీయ వాదాన్ని, ఐక్యతను గౌరవ ప్రధాని నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా ర్యాలీలను దేశ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ మూడు రోజులు మహనీయుల ఆశయాలను కొనసాగిస్తూ వారి విగ్రహాలను శుద్ధి చేస్తూ, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేయాలని, జాతీయ భావం పెంపొందించుకోవాలని , పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలలో భారతదేశాన్ని స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు నిలయంగా మోడీ గారు పరిపాలన కొనసాగిస్తున్నారని కాశ్మీర్ లాంటి సమస్యాత్మక ప్రాంతాల్లో కూడా మోడీ గారి పాలనలో స్వేచ్ఛగా హర్ ఘర్ తిరంగా కార్యక్రమలను నిర్వహించుకోవడం జరుగుతుంది, బంగ్లాదేశ్ హిందువులపై జరుగుతున్న దాడిని కాంగ్రెస్ పార్టీ ఖండించకపోవడం వారి ఓటు బ్యాంకు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఏసిపి జన్మదిన వేడుకలు

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో పెద్దపెల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ జన్మదిన వేడుకలు మండల వాసులు ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పెద్దపెల్లి ఏసిపి గజ్జి కృష్ణ యాదవ్ గతంలో కాల్వ శ్రీరాంపూర్ ఎస్సైగా పనిచేసినప్పుడు నిరుపేద చెంచులకు ఇండ్లు కట్టించిన ఘనత ఏసీపీ కృష్ణ కే దక్కుతుందన్నారు. వారు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండి ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మేకల మల్లేష్ యాదవ్, బాలే శివప్రసాద్,ఈరవేణి కిరణ్, రవి ప్రభాకర్ మొగిలి ముని శేఖర్ ఈశ్వర్ తదితరులు ఉన్నారు.

## ఆర్జీ-3 ఏరియా సేఫ్టీ అధికారి గా జంగేటి

**- పదవి బాధ్యతలు స్వీకరణ**

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 ఏరియా సేఫ్టీ అధికారి (ఏ.ఎస్.ఓ)గా జంగేటి.రాజశేఖర్ నియమితు లయ్యారు. ఈయన బుధవారం ఆర్.జి-3 ఏరియా జీ.ఎం నరేంద్ర. సుధాకర రావు ను కలిసి రిపోర్ట్ చేసారు. జీఎం కార్యాలయంలో బాధ్యతలను స్వీకరించారు. ఈయన భూపాలపల్లి ఏరియా లోని కె.టి.కె-1 గ్రూప్ పి.ఓ గా పనిచేసి ఆర్.జీ -3 ఏరియా సేఫ్టీ అధికారి గా బదిలీ పై వచ్చారు. ఈ సంధర్భంగా పలువురు అధికారులు,ఉద్యోగులు కల్సి శుభాకాంక్షలు తెలిపారు.



## కరాటే విద్యార్థులను అభినందించిన సీఐ

**సూర్య, హుజురాబాద్**

కరాటే పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించిన హుజురాబాద్ పట్టణానికి చెందిన పలువురు కరాటే విద్యార్థిని, విద్యార్థులను హుజురాబాద్ టౌన్ సిఐ జి. తిరుమల్ అభినందించారు. వారికి మెడల్స్, సర్టిఫికెట్లను అందజేసి భవిష్యత్తులో మరింత ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ శోటోకాన్ కరాటే డో ఇండియా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు, కరాటే మాస్టర్ ఎస్కే జలీల్, కరాటే విద్యార్థులు గౌసియా, ఫాతిమా, జున్ను శ్రీ ప్రణవి, హుమేరాతస్ నిమ్, ఎస్.కె సదుల్లా బాబా, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చందుపట్ల జనార్దన్, న్యూ కాకతీయ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బద్దుల రాజ్ కుమార్, మొహమ్మద్ తౌసీఫ్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ నాయకుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ

**సూర్య,రాయికల్**

రాయికల్ మండలంలోని కొత్తపేట గ్రామంలో కాంగ్రెస్ నాయకులు రాజుకుమార్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పరామర్శించారు.కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.వీరివెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి, మండల సీనియర్ నాయకులు చింతల పెల్లి గంగారెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మహేందర్ గౌడ్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కొయ్యడి మహిపాల్ రెడ్డి,వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

## టై..బెల్ట్ పంపిణీ

**సూర్య ఇబ్రహీం పట్నం**

జడ్పీహెచ్ఎస్ పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాల వర్శకొండలోని 200 మంది విద్యార్థులకు గ్రామ తాజా మాజీ ఎంపీటీసీ పొనకంటి వెంకట్ ఉచిత TIE -BELT-ID CARDS విద్యార్థినీ విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజేందర్, ప్రైమర్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు భాస్కర్ , అవుల లావణ్య, మాజీ ల చైర్మన్ మీర గంగాధర్,తల్లిదండ్రులు, ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.



## నూర్ బాషా సంఘం అధ్యక్షుడికి సన్మానం

**సూర్య మెట్‌పల్లి:-**



నూర్ బాషా (ముస్లిం) సంఘం ఎన్నికల్లో అబ్దుల్ రబ్ విజయం సాధించగా బుధవారం మాజీ ఎమ్మెల్యే దివంగత నేత కొమిరెడ్డి రాములు నివాసంలో టిపిసిసి నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ రబ్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రోళ్ల హనుమాన్లు, ఎలుముల్లా రాంబాబు, బత్తుల ప్రసాద్, రైసొద్దీన్, ఖాజా అజీమ్, పెంట ప్రణయ్, అలిమ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## జీడికే 11ఇంక్లైన్ లో మొక్కలు నాటడం జరిగింది

**సూర్య 8 ఇంక్లైన్ కాలనీ**



ఆర్జీ1 జీడికే 11 ఇంక్లైన్ లో మొక్కల్ నాటడం జరిగింది ఈ కార్యక్రమంలో గని ఏజెంట్ చిలక శ్రీనివాస్ గని ట్రాన్స్ఫర్ తో వెళ్తున్న మేనేజర్ నెహ్రూ ఎస్ ఓ నుండి మేనేజర్ ప్రమోషన్ తో వచ్చిన మేనేజర్ బి మల్లేశం వెల్ఫేర్ ఆఫీసర్ రవీందర్ బ్రాంచ్ సెక్రటరీ ఆరెల్లి పోశం ఫిట్ సెక్రెటరీ సంపత్, యూనియన్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## 78వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా కృష్ణవేణీ విద్యార్థుల భారీ ర్యాలీ




**సూర్య, సెంటినరీ కాలనీ**

భారత దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోది పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా స్థానిక రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు సెంటనరీ కాలని మార్కెట్ నుండి పాఠశాల వరకు 600 మంది విద్యార్థిని, విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా రామగిరి ఎస్ఐ చంద్ర కుమార్ హాజరై విద్యార్థులకు భారతీయత భావం, దేశభక్తి, మత సామరస్యం గురించి వివరించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు బర్ల.శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్ బాబు, అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి మరియు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఓపెన్ స్కూల్ ఇంటర్, టెన్త్ అడ్మిషన్లు ప్రారంభం

**సూర్య, సెంటినరీ కాలనీ**



తెలంగాణ ఓపెన్ స్కూల్ టీ.ఓ.ఎస్.ఎస్ విధానంలో టెన్త్, ఇంటర్ చదవడానికి 2024-2025 విద్యా సంవత్సరానికి ఈనెల 8వ తేదీ నుండి అడ్మిషన్స్ ప్రారంభమైనవి. బడి మధ్యలో మానేసిన వారికి, 10వ తరగతి ఫెయిల్ అయి, 14 సంవత్సరాలు నిండిన వారికి పదో తరగతి చదువుకునే అవకాశం కల్పించారు.15 సంవత్సరాల నుండి పదవ తరగతి పూర్తి అయిన వారందరూ, ఇంటర్మీడియట్ ఫెయిల్ అయిన వారికి ఇంటర్మీడియట్ కోర్సు చదువుకునే అవకాశం ఉంది. ఈనెల 8వ తేదీ నుంచి సెప్టెంబర్ 10వ తేదీ వరకు అడ్మిషన్లు చేసుకోవడానికి అవకాశం కల్పించినట్టు ఉమ్మడి కరీంనగర్ జిల్లా కోఆర్డినేటర్ చల్వాజి నాగేశ్వరరావు, ప్రగతి హై స్కూల్ సెంటినరీ కాలనీ ఏఐ. కోఆర్డినేటర్ అబ్బు కేశవరెడ్డి తెలిపారు.

## మహిళా అనుమానస్పద మృతి

**సూర్య పెద్దపల్లి రూరల్**

పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామానికి చెందిన వికలాంగులైన జోగుల శారద(30) బుధవారం ఇంట్లో అనుమానస్పద స్థితిలో మృతి చెందింది. శారద తండ్రి చంద్రయ్య ఉదయం ఇంట్లో నుండి బయటకు వెళ్లి తిరిగి సాయంత్రం నాలుగు గంటల ప్రాంతంలో ఇంటికి వచ్చి చూడగా శారద అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉండడం గమనించి పోలీసులకు సమాచారం అందించారు. మృతి పై అనుమానం ఉన్నట్లు మృతురాలి తండ్రి చంద్రయ్య పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయగా ఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేపట్టినట్లు పెద్దపల్లి ఎస్సై లక్ష్మణరావు తెలిపారు.

# శిక్షలతోనే సమాజంలో మార్పు.

## - నేరాలకు పాల్పడిన వారికీ జైలు శిక్ష తప్పదు -జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## - మూడు కేసుల్లో ఒక యావజీవ శిక్షతోపాటు సంవత్సరం జైలు శిక్ష విధించిన న్యాయస్థానం

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

నేరాలకు పాల్పడితే ఎంతటి వారైనా కఠిన శిక్షలు తప్పవని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ రాజన్న సిరిసిల్ల జిల్లాలో వివిధ నేరాలకు పాల్పడిన ముగ్గురికి న్యాయస్థానం ఒకరికి జీవిత ఖైదుతో పాటు ముగ్గురికి జైలు శిక్ష విధించిందని తెలిపారు.

వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వట్టెంల గ్రామానికి చెందిన బారాజు మల్లారెడ్డి, బారాజు నరసింహారెడ్డి అనే నిందితులు భూ వివాదంలో అదే గ్రామానికి చెందిన జమ్మిరెడ్డి రామిరెడ్డి, కనక రెడ్డి,లచ్చిరెడ్డి అనే వారిపై దాడికి పాల్పడ్డారు. ఈ దాడిలో రామ్ రెడ్డి మృతిచెందగా పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేశారు. సాక్షాధారాలను పరిశీలించిన న్యాయస్థానం బుధవారం నిందితులైన బారాజు మల్లారెడ్డికి జీవిత ఖైదు, 5వేల జరిమానా, మరో నిందితుడు బారాజు నరసింహారెడ్డికి ఏడు సంవత్సరాల జైలు శిక్ష,3000 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించింది. కొనరావుపేట్ మండలం ధర్మారం గ్రామానికి చెందిన గంగుల రమేష్ అనే వ్యక్తి 2018 సంవత్సరంలో కాళేశ్వరం ప్రాజెక్టు పనిలో భాగంగా టిప్పర్ డ్రైవర్ గా పనిచేసేవాడు.రెండు నెలలు పనిచేసిన తర్వాత అతని ప్రవర్తన బాగాలేక ప్రాజెక్టు పనులకు చెడ్డ పేరు వస్తుందని ఉద్దేశంతో అతని విధులనుండి తీసివేయడం జరిగింది. ఈ విషయాన్ని గంగుల రమేష్ మనసులో పెట్టుకొని ప్రాజెక్టు మెనేజర్ అయిన చేకూరి కృష్ణంరాజు ని చంపాలని ఉద్దేశంతో తన వద్ద ఉన్న స్క్రూ డ్రైవర్ తో దాడి చేశాడు. కొనరావుపేట్ పోలీస్ స్టేషన్ లో ప్రాజెక్టు మెనేజర్ చేకూరి కృష్ణంరాజు పిర్యాదు మేరకు అప్పటి ఎస్.ఐ పర్శరములు కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించి కోర్టు లో ఛార్జ్ షీట్ దాకాలు చేశారు.ఈ కేసులో పూర్వపరాలను పరిశీలించిన న్యాయమూర్తి నేరం రుజువు కావడంతో నిందితునికి సంవత్సరం జైలు శిక్ష, 1100 రూపాయల జరిమానా విధిస్తు తీర్పు చెప్పారు. సిరిసిల్ల పట్టణం చంద్రంపేటకి చెందిన



కావాలి రాజు అనే వ్యక్తి తన భార్య కావలి లక్ష్మి పై పైకి ఎరువ సెల్లు పోసి హత్యాయత్నం చేసిన కేసులో సిరిసిల్ల పోలీస్ స్టేషన్ లో కావాలి రాజు పై కేసు నమోదు అయింది. కేసు పూర్వాపరాలను పరిశీలించిన న్యాయమూర్తి రాధిక జైశ్వాల్ నిందుతుడు అయిన కావలి రాజుకి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు 100 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని ఎస్పీ వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ శిక్షలతోనే సమాజంలో మార్పు వస్తుందని, పోలిసులు,ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ చేసి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని అన్నారు.పై మూడు కేసులో నిందితులకి శిక్ష పడటం లో కృషి చేసిన పీపీ లు వేముల లక్ష్మి ప్రసాద్ ,నర్సింగరావు, ఎస్.ఐ రవీంద్రనాయుడు, కోర్ట్ కానిస్టేబుల్ లు రమేష్, మహేందర్, లతీఫ్, హెడ్ కానిస్టేబుల్స్ శంకర్, కానిస్టేబుల్ నరేందర్,లను జిల్లా ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ప్రైమరీ స్కూల్ కు ప్యూరిఫైడ్ వాటర్ మిషన్ అందజేత..

**సూర్య గంభీరావుపేట**




గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామ ప్రైమరీ పాఠశాలకు సోమారపు మధు, కంటం రాజు మరియు అల్లాడి రాజు ముగ్గురు మిత్రులు కలిసి ప్యూరిఫైడ్ వాటర్ మిషన్ విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సోమారపు మధు మాట్లాడుతూ ప్యూరిఫైడ్ వాటర్ మిషన్ విలువ సుమారు రూ. 15 వేలు ఉంటుందని,విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందిం చాలన్న సదుద్దేశంతో ఈ ప్యూరిఫైడ్ వాటర్ మిషన్ అందించినట్లు వారు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు జక్కుల యశు పాలు,అజయ్,సతీష్ కిరణ్, శిరిష, యూత్ సభ్యులు సాగర్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు ఆర్థిక భరోసా సీఎం సహాయనిధి!

**సూర్య కోనరావుపేట**



పేద, మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసానిస్తుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి తాళ్లపల్లి ప్రభాకర్ అన్నారు.కోనరావుపేట మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన కటుకం సుదర్శన్ 28 వేల 500,తాళ్లపల్లి వెంకటేష్ 10 వేల500 ల విలువైన చెక్కులు మంజూరు కాగా బుధవారం స్థానిక నాయకులతో కలిసి ఆయన లబ్ధిదారులకు పంపిణీ చేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఆర్థిక స్థోమత లేక అనారోగ్యాల బారిన పడుతున్న పేదలకు సీఎం సహాయ నిధి కార్పొరేట్ వైద్యంతో స్వస్థత పొందేందుకు ఎంతగానో దోహదపడుతున్నదన్నారు.ఆర్థిక సమస్యతో బాధపడే వారికి సీఎం సహాయ నిధి కొండంత భరోసాగా మారిందన్నారు. చెక్కుల మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డి, మంజూరుకు కృషి చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి లకు లబ్ధిదారులు,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అద్యక్షుడు లంబ రాజు ,కాంగ్రెస్ నాయకులు ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, దుర్గం చిరంజీవి, బంటు రాజేందర్, మహమ్మద్ అజ్మొద్దీన్, వంగపెల్లి శోభన బాబు, బర్మ మల్లేశం, తాల్లపెల్లి శ్రీనివాస్, ఈర్ల అంజయ్య,లచ్చయ్య తిరుపతి రెడ్డి, జవ్వాజి శ్రీకాంత్, వంగపల్లి ప్రశాంత్, మధుకర్ రెడ్డి, వంగపెళ్ళి మనోహర్, పెరుగు రమేష్, ముష్ణం పరశు రాములు, పిట్టల రాములు,తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కో ఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా తండ్రి మృతి

**సూర్య ముస్తాబాద్**



ముస్తా బాద్ లో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మాజీ కో ఆప్షన్ మెంబర్ సర్వర్ పాషా తండ్రి బాబుమియా బుధవారం రోజున మృతి చెందాడు.సర్వర్ పాషా కుటుంబాన్ని నాప్కాబ్ చైర్మన్ కొండురి రవీందర్ రావు,తోట అగయ్య లు, బి ఆర్ఎస్ నాయకులు పరామర్శించారు.ఈ కార్యక్రమములో మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య,గణరాజు,మాట్ల మధు,గండ్ల సుమతి, నర్సగౌడ్,గూడూరి భరత్, అన్వర్, కోడే శ్రీనివాస్,శీలం స్వామి,యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## సిరిసిల్ల మార్కండేయ దేవాలయంలో నేటి నుండి చండీయాగం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల శ్రీ శివ భక్త మార్కండేయ దేవాలయంలో నేటి నుండి మూడు రోజులపాటు చండీయాగం నిర్వహిస్తుండగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

లోక కళ్యాణార్థం,సిరిసిల్ల పట్టణ ప్రజల సంక్షేమం కోసం వస్త్ర వ్యాపారం సజావుగా సాగాలని కాంక్షిస్తూ పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నేటి నుండి చండీయాగం నిర్వహిస్తుండగా ఎన్నికై ఆలయ ఆవరణలో ఏర్పాటు చేస్తున్నారు. చండీయాగానికి సంబంధించిన హెూమ గుండాలు ఏర్పాటు అయింది మరోవైపు పందిరిల్లతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు.యాగశాల ప్రాంగణాన్ని తోరణాలతో అలంకరించారు. చండీయాగానికి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నారు. మూడు రోజులపాటు చండీయాగ కార్యక్రమాలు జరుగుతాయని పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గోలి వెంకటరమణ తెలిపారు.నేడు చండీమాతను పట్టణంలో ఊరేగింపుగా మార్కండేయ దేవాలయానికి తీసుకురావడం జరుగుతుందని తెల్లవారు జామున నుండి రెండు రోజులపాటు చండీయాగం నిర్వహించి పూర్ణా హుతితో కార్యక్రమాలు ముగుస్తాయని తెలిపారు. చివరి రోజైన ఆదివారం రోజున మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వారు తెలిపారు.

## స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం

**సూర్య సిరిసిల్ల టౌన్**



కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొట్టమొదటిసారిగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్రంలో అధికార పగ్గాలు చేపట్టిన కాంగ్రెస్ పార్టీ మొట్టమొదటిసారిగా తెలంగాణలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించుకుంటున్న సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో వేడుకలకు అధికారులు కసరత్తు చేస్తున్నారు.స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానం వేదిక కానున్నది. ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ జాతీయ పతాకావిష్కరణ,వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవుతున్న నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాట్లను చేస్తున్నారు.వేడుకలను తిలకించేందుకు సామినాలు,కుర్చీలు ఏర్పాటు చేశారు.పోలీస్ పర్యాడ్,గౌరవ వందనం చేసేందుకు వీలుగా గ్రౌండ్ ను చదును చేశారు.మరోవైపు ప్రభుత్వ పథకాలను ప్రజలు వీక్షించేందుకు ఆయా శాఖల వారి కోసం స్టాల్స్ ఏర్పాటు చేశారు.విఐపి గ్యాలరీ,ప్రజాప్రతినిధుల గ్యాలరీ,పార్టీ నాయకుల కోసం ప్రత్యేకించి గ్యాలరీలను ఏర్పాటు చేశారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా నేటి ఉదయం 10 గంటలకు ప్రభుత్వ విప్ శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరిస్తారు.తదనంతరం ముఖ్య అతిథి సందేశ అనంతర%శీ%,విద్యార్థుల సంస్కృతిగా కార్యక్రమాలు చివరగా వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసా పత్రాలను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించనున్నారు.

## వాహనాల టాక్స్, బకాయిల చెల్లింపులపై కళాప్రదర్శన

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండల కేంద్రంలో రవాణా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక బృందం ఆధ్వర్యంలో వాహనాల రవాణా టాక్సీ చెల్లింపుల పై, బుధవారం కళా ప్రదర్శనలు నిర్వహించారు .ఈ సందర్భంగా రవాణా వాహన టాక్స్ లు, బకాయిలు వెంటనే చెల్లించి రవాణా శాఖకు సహకరించాలని కోరారు. పెండింగ్ లో ఉన్న టాక్స్ లు చెల్లింపులు 50 శాతం జరిమానా తో స్వచ్ఛందంగా రవాణా వాహన వినియోగ దారులు చెల్లించాలని సూచించారు. వాహనాల తనిఖీల్లో అధికారులకు టాక్సీ కట్టని వాహనాలు పట్టుబడితే 200శాతం అధికమైన పెనాల్టీ విధిస్తారని పేర్కొన్నారు. వాహనదారులు సకాలంలో వాహనాల టాక్సీలు , ఫిట్ నెస్,ఇన్సూరెన్స్ క్లియర్ గా ఉంచుకోవాలని సూచించారు. ప్రయాణ సమయంలో వాహనాలపై వెళ్ళేటప్పుడు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని కోరారు రవాణా శాఖ నిబంధనలు తప్పక పాటించాలనీ ప్రజలకు అర్థమయ్యేలా ఆట పాట ల ద్వారా కళా ప్రదర్శన ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీమ్ లీడర్ పొత్తూరి రాజు,కళాకారులు గడ్డం దేవయ్య, పూడూరి సంజీవ్, అంతడుపుల ఝాన్సీ, లావణ్య, కిన్నెర శ్రీలత, అనుముల శిరీష,గ్రామస్తులు, పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మంత్రి, ప్రభుత్వ విప్

**సూర్య వేములవాడ**



అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటనను దిగ్విజయంగా ముగించుకుని బుధవారం తెలంగాణకు చేరుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆర్థికాభివృద్ధి, యువతకు ఉద్యోగ ఉపాధి కల్పనకు దోహదపడే పెట్టుబడులే లక్ష్యంగా అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటనను దిగ్విజయంగా ముగించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులకు వాటర్ ప్యూరిఫైర్ వితరణ

**సూర్య వేములవాడ:**



వేములవాడ అర్బన్ మండలం శాత్రాజుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీ నారాయణ వాటర్ ప్యూరిఫైర్ ను పాఠశాలకు బహుకరించారు. మంచి నీటి కొరకు విద్యార్థులు ఉపాద్యాయులు ఇబ్బందులు పడుతున్నందున సందర్భంగా పాఠశాలకు బహుకరించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా వేములవాడ పట్టణ 1వ వార్డు కౌన్సిలర్ సంగ హనుమవ్వ – స్వామి పాఠశాల అభివృద్ధికి అన్నివిధాలుగా కృషి చేస్తూ విద్యార్థుల నమోదు పెంచటానికి సహకరిస్తామని తెలిపారు. 2వ వార్డు కౌన్సిలర్ జయ – సలీం డిజిటల్ బోర్డు లు వినియోగించుకుంటూ భోధన చేస్తున్నందుకు ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జీవన జ్యోతి, ఉపాద్యాయులు, రాజయ్య, సదయ్య, మాధవీలత, కిరణ్ కుమార్, సత్యనారాయణ, మల్లేష్ గ్రామస్థులు తిరుపతి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ విలీనం వద్దు గ్రామపంచాయతీ ముద్దు

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల మున్సిపల్ లో విలీనమైన గ్రామాలను తిరిగి గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని విలీన గ్రామాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.సిరిసిల్ల మున్సిపల్ పరిధిలో ఏడు గ్రామాలను మున్సిపాలిటీలో విలీనం చేయగా తిరిగి గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ వెళ్లిన గ్రామాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు.రగుడు వార్డు కార్యాలయం ఎదుట గ్రామస్తులు,బిజెపి నాయకులు బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో సిరిసిల్ల మండలానికి అనుసంధానంగా ఉన్న రగుడు, చంద్రంపేట,చిన్న బోనాల,పెద్ద బోనాల,పెద్దూరు, జగ్గారావు పల్లె,సర్దాపూర్ గ్రామాలను సిరిసిల్ల మున్సిపాలిటీలో కలిపారని దీనివల్ల అభివృద్ధికి ఆమడ దూరం ఉన్నాయని బిజెపి యువ మోర్చా అధ్యక్షుడు అనిల్ అన్నారు.గ్రామాలలో ఉపాధి హామీ పథకం ద్వారా చాలామంది లబ్ధి పొందాలని విలీన గ్రామాల వల్ల ఉపాధి హామీ పథకం వర్తించకుండా పోయిందన్నారు.మొన్నటి ఎన్నికల్లో మాజీ మంత్రి కేటీఆర్ తిరిగి గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని,ఇప్పుడు పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేస్తామని ఎన్నికల హామీ ఇచ్చారని ఇచ్చిన మాట ప్రకారం గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలని లేకుంటే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అనిల్ హెచ్చరించారు.